

ఎవరైనా మిమ్మల్ని గుర్తుపట్టి, "ఓ హ్, మీరు చాలా మంచివారు" అని అంటే ఏంటి? అయితే ఏంటి? ఆ వ్యక్తి మనసులో ఆ ఆలోచన వచ్చి పోయింది. ఆ మనసు పోయింది! బహుశా వాళ్ళు కొన్ని రోజులు, కొ న్ని నెలలు మీ పట్ల ఆకర్షణ కలిగి ఉండవచ్చు - అయితే ఏంటి! అది కూడా పోతుంది, అది కూడా పో తుంది.ఒకరిని ఆకర్షించడంలో ఏ ముంది? మీరు ఒకరిని ఆకర్షిస్తారు. అయితే ఏంటి? మీరు వారిని పొం దారా? ఏమైనా జరిగిందా? మీకు ఏమైంది? మీ చేతులు ఖాళీగా ఉ న్నాయి! ఇతరులను ఆకర్షించడాని కి ప్రయత్నించడంలో చాలా శక్తి వృ ధా అవుతుంది, ఆకర్షించాలని కో రుకోవడంలో, నేను మీకు చెప్తు న్నాను, దానికి వ్యతిరేకం జరుగు తుంది. ప్రజలు గొడవలు, విభేదాల లోకి దిగుతారు. చాలా సంబంధా లలో ఇదే జరుగుతుంది. మీరు మీ ఆకర్షణను నిలుపుకోవాలను కుం టారు. మీరు ఎంత దగ్గరైతే, ఆ ఆ కర్షణ ఎక్కడో, ఎలాగో పోతుంది మరియు మీరు దానిని మరింత పెంచుకోవాలనుకుంటారు. ఆకర్ష ణను నిలుపుకునే ప్రయత్నంలో, మీరు పోరాడుతారు, మీరు అస్వా భావికంగా మారతారు, మీరు దుః ఖిస్తారు. అది నిజం కాదా? భగ వంతుడే మీ అస్తిత్వానికి మూలం. మీరు ఉల్లిపాయ పొరలను ఒలిచి కేంద్రానికి చేరుకున్నప్పుడు, అక్క డ శూన్యత ఉంటుంది. అదేవిధం గా ప్రతిదీ ఆ శూన్యం నుండే ఏర్ప డింది. సమస్తం భగవంతుడే, ప్రతి దీ భగవంతుడే మరియు ఆ చైత న్యం ప్రతిచోటా వ్యాపించి ఉంది. భగవంతునితో ఐక్యత లేకుండా జీ వితం అసంపూర్ణం. పరిణతి చెంది న మనస్సు, వికసించిన హృద యం ఈ ఐక్యత కోసం తపిస్తాయి.

\- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 186 | గురువారం | 07 మే 2026 | పేజీలు : 04 వెల ₹5




# తమిళనాడు 'రాజకీయం'

విజయ్ ప్రమాణ స్వీకారంకు గవర్నర్ మోకాలడ్డు

**ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలాన్ని చూపించాలన్న అర్లేకర్.. విజయ్ ప్రమాణంపై అస్పష్టత**

**118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి**

**మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన**

**పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం**

టీవీకే అధినేత విజయ్‌కు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఝలక్ ఇచ్చారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 108 స్థానాలు దక్కించుకుని అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. అయితే.. అధికారంలోకి వచ్చేందుకు అవసరమైన సంఖ్యాబలం లేకపోవడంతో ముందు మెజారిటీ చూపించాలని గవర్నర్ తేల్చి చెప్పారు. గవర్నర్ అర్లేకర్‌తో బుధవారం సాయంత్రం విజయ్ భేటీ అయ్యారు.

## బద్ధశత్రువులు ఏకమయ్యేనా !

**తమిళనాడు అసెంబ్లీ రద్దు**

**నేటి విజయ్ ప్రమాణ స్వీకారం వాయిదా**

**తమిళనాట మారుతున్న రాజకీయ సమీకరణాలు**

**ఏకమవుతున్న డిఎంకె, అన్నాడిఎంకె పార్టీలు**

04

## మహానగరం మెట్రో2కు
# మద్దతివ్వండి

**కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్**

**ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామిగా ఉండండి**

**'ఎయిర్‌పోర్ట్ - ఫ్యూచర్ సిటీ' ఫేజ్ -3 కింద చేపట్టండి**

**కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి**

**కేరళంలో మోదీ, షాలను ఓడించాం: సీఎం రేవంత్**



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 నిర్మాణానికి చేయూతనివ్వాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఫేజ్-2 ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కోరారు. ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని గుర్తుచేశారు. బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని ఆయన నివాసంలో రేవంత్‌రెడ్డి కలిశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, ఫేజ్-3 (ఆర్జీఐ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్‌సిటీ)పై ఖట్టర్‌తో చర్చించారు. వేగంగా అభివృద్ధి

మిగతా 2 లో

## ట్రాఫిక్ మళ్లింపుపై మండిపడ్డ ముఖ్యమంత్రి

**నా కోసం ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు**

**ఖబాధ్యులైన అధికారులపై చర్యలకు డీజీపీకి ఆదేశాలు**

**సీఎం పర్యటనల్లో ఇక సింగిల్‌లైన్ విధానం**

**కమిషనర్లతో డీజీపీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్**

02

02

## నామినేటెడ్ కోలాహలం

రాష్ట్రంలోని పలు కుల కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం



## జొన్న రైతులకు అండదండ

02

బహిరంగ మార్కెట్‌లో వేలానికి ఇక స్వస్తి

మొక్కజొన్న, జొన్న రైతులకు ప్రభుత్వం అండ



# అర్ధరాత్రి పోకిరీల ఆటకట్టేందుకు ఆపరేషన్

**సాధారణ మహిళగా సీపీ సుమతి అర్ధరాత్రి ఒంటరిగా.. నడిరోడ్డుపై..**

పోకిరీల ఆటకట్టించడానికి సీక్రెట్ ఆపరేషన్

దిల్‌సుఖ్‌నగర్ బస్టాండు దగ్గర్లో సీపీ సాహసం

చుట్టుముట్టిన పోకిరీలు.. మద్యం మత్తులో వేధింపులు

40 మంది అదుపులోకి.. అంతా విద్యార్థులు, ఉద్యోగులే

తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారికి కౌన్సిలింగ్

తోకలు కట్‌చేస్తానని వార్నింగ్ ఇచ్చిన మల్కాజిగిరి సీపీ

02

అది నగరంలోని దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్. సమయం మంగళవారం అర్ధరాత్రి 12 గంటలు. అప్పుడే ఓ మహిళ.. బస్సు కోసం నిరీక్షిస్తున్నట్లుగా అక్కడికి చేరారు. తాను ఎక్కాల్సిన బస్సు రాలేదన్నట్లుగా అటూ ఇటూ తిరిగారు. అంతే.. పలువురు పోకిరీలు బైక్‌లపై వచ్చి ఆమె చుట్టూ రౌండ్లు కొట్టడం మొదలుపెట్టారు. వెకిలిచేష్టలకు దిగారు. 'ఎంతకొస్తావ్? ఎటు వెళ్దాం?' అంటూ వేధించారు.



03

# రాష్ట్రంలో రాహుల్ రాబంధు

నెలనెలా రాహుల్‌గాంధీకి కప్పం కట్టి సీఎం పదవి రెన్యువల్ చేసుకుంటున్నారు

ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి

ధాన్యంలో తాలు తీస్తే నీ తోలు తీస్తారు..

పైసల బస్తాలు మోసే సన్నాసికి ఎరువుల బస్తాలు ఇచ్చే తెలివేది?

వరంగల్ డిక్లరేషన్ పేరిట రైతులకు దగా

ఒక్క ఊళ్లో పూర్తిగా రుణమాఫీ జరిగినా రాజకీయాల్లోంచి తప్పుకుంటా..

'రైతు సంగ్రామ సదస్సు'లో కేటీఆర్ ఫైర్

# ప్రభుత్వ మౌనం ప్రమాదకరం



03

**ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ**

**రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత**

ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాధ్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు.



03

## ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ ప్రాపగాండా

141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా

**95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం**

**రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి**

# మహానగరం మెట్రో2కు మద్దతివ్వండి



మొదటి పేజీ తరువాయి

చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశంతోనే మెట్రో ఫేజ్-1ను ఎల్అండ్‌టీ సంస్థ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో 7కారిడార్లతో మొత్తం 122.9కి.మీ మేర నెట్‌వర్క్ కోసం రూ.38,595 కోట్ల అంచనా వ్య యంతో రూపొందించిన డీపీఆర్‌ను ఇప్పటికే కేంద్రానికి సమర్పించినట్లు తెలిపారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్ర యం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్ -3గా చేపట్టాలని కోరారు. మెట్రో ఫేజ్-3కి సంబంధించిన డీపీఆర్‌ను కూడా ఇప్పటికే సమర్పించామని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎన్.వి.ఎస.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

### కేరళంలో మోదీ, అమిషాలను ఓడించాం: రేవంత్‌రెడ్డి

కేరళంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చిన ఆయన విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో మోదీ షాలను కేరళంలో ఓడించినట్లు వ్యాఖ్యానించారు.

# ట్రాఫిక్ మళ్లింపుపై మండిపడ్డ ముఖ్యమంత్రి

**తాను వెళ్లే మార్గంలో ట్రాఫిక్ నిలిపివేతపై ముఖ్యమంత్రి ఆగ్రహం**

**బాధ్యులైన అధికారులపై చర్యలకు డీజీపీకి ఆదేశాలు**

**సీఎం పర్యటనల్లో ఇక సింగిల్‌లైన్ విధానం**

**కమిషనర్లతో డీజీపీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తన పర్యటనల సమయంలో ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలపవద్దని, సామాన్య వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగనీయొద్దని.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌కు సూచించారు. బుధవారం సీఎం ఢిల్లీ పర్యటన నిమిత్తం శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్తున్న క్రమంలో భారీ వాహనాలతో పాటు కార్లు, ద్విచక్ర వాహనాలను సైతం ఆపివేయడాన్ని గమనించి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని, కాన్వాయ్ వెళ్తున్న దారే కాకుండా ఎదురెదురు రోడ్లపైనా వాహనాలను ఎందుకు నిలిపివేయాల్సి వచ్చిందని, దీనికి బాధ్యులైన, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా పోలీసు కమిషనర్లతో వీడియో కాన్ఫరె న్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై సీఎం పదేపదే మాట్లాడటం సమస్య తీవ్రతను తెలియచేస్తోందని, క్షేత్రస్థాయి అధికారులు దీనిని తీవ్రంగా పరిగణించాలని ఆనంద్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకర ణకు అదనపు డీజీపీ స్థాయి అధికారి నేతృత్వంలో ట్రాఫిక్ బ్యూరో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. సీఎం కాన్వాయ్ వెళ్లే సమయంలో ఇకపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలపకుండా సింగిల్ లైన్‌గా విభజించి వాహనాలను పంపించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. రద్దీ సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం త్వరలో ప్రారంభం కానుండడంతో నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి సత్వర నిర్ణయాలు తీసుకోవాలని డీజీపీ పేర్కొన్నారు. ఓఆర్ఆర్‌పై అక్రమ పార్కింగ్‌ను నిరోధించాలన్నారు. సిటీ సెక్యూరిటీ వింగ్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్‌లతో ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుంటూ వీవీఐపీల రాకపోకల విషయంలో అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో శాంతిభద్రతల పోలీసులు భాగస్వాములు కావాలన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు సజ్జనార్, డాక్టర్ రమేష్, సుమతి, ఫ్యూచర్ సిటీ జాయింట్ కమిషనర్ చందనా దీప్తి, రోడ్ సేఫ్టీ ఐజీ రమేష్ నాయుడు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఓఎస్డీ కమలాసన్ రెడ్డి, సీఎం భద్రతాధికారి చక్రవర్తి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అతలాకుతలం!

### అర్ధరాత్రి పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం..

### కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయినధాన్యం

అకాల వర్షం అన్నదాతలను అతలాకుతలం చేసింది. మంగళవారం అర్ధరాత్రి పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం సృష్టించింది. కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి ఉంచిన ధాన్యంతో పాటు కోతకు వచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బ తిన్నది. తోటల్లో మామిడి నేల రాలి తీరని నష్టం వాటిల్లింది. మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో గాలి వానలు పడ్డాయి. పలుచోట్ల విద్యుత్తు స్తంభాలు, పెద్ద పెద్ద చెట్లు విరిగిపడ్డాయి. మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి, బెల్లంపల్లి, జైపూర్, భీమారం, చెన్నూ రు, మందమర్రి, కన్నెపల్లి మండలాల్లోని 1,830 మంది రైతులకు చెందిన 3,191 ఎకరాల వరి నీటి పాలైంది. ఇటు జైపూర్, దండేపల్లి, హాజీపూర్ మండలాల్లోని 140 మంది రైతులకు చెందిన 411 ఎకరా ల్లో మామిడి పంట దాదాపు 50శాతం మేర దెబ్బ తిన్న ట్లు ఉ ద్యానశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం మండలం బామనగర్‌లో పలు ఇళ్ల రేకుల పైకప్పులు ఎగిరిపోయాయి. పెంచికల్‌పేట మండలం ఎల్కపల్లి శ్యాం అనే రైతుకు చెందిన ధాన్యం కుప్పపై పిడుగు పడడంతో కాలిపోయింది. భూపాలపల్లి జిల్లాలో సుమారు గంట పాటు ఎడతెరిపి లేకుండా ఈదురుగాలులు, పిడుగులతో కురిసిన వానకు ఐదు మండలాలు అతలాకుతలమయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లోని సుమారు 35వేల క్వింటాళ్లు తడిసి ముద్దయ్యింది. 45 క్వింటాళ్ల మామిడి నేలరాలింది. క్వింటాళ్ల కొద్దీ వరి ధాన్యం వరదకు కొట్టుకుపోయింది. పెద్దపల్లి జిల్లాలోని మంథని, కమాన్‌పూర్, ముత్తారం, ధర్మారం, పాలకుర్తి, అంతర్గాం మండలాల్లోనూ గాలి వానతో పంటలకు నష్టం వాటిల్లింది. ములుగు, జనగామ జిల్లాల్లోనూ కల్లాల్లో అరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. మంథని వ్యవసాయ మార్కెట్‌లో ఆరబోసిన వరి ధాన్యం కొట్టుకుపోవడంతో రైతులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. బుధవారం మార్కెట్‌ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు.. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. కాగా, బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పలు చోట్ల 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# అర్ధరాత్రి పోకిరీల ఆటకట్టేందుకు ఆపరేషన్



### సాధారణ మహిళగా సీపీ సుమతి అర్ధరాత్రి ఒంటరిగా.. నడిరోడ్డుపై..

**పోకిరీల ఆటకట్టించడానికి సీక్రెట్ ఆపరేషన్**

**దిల్‌సుఖ్‌నగర్ బస్టాండు దగ్గర్లో సీపీ సాహసం**

**చుట్టుముట్టిన పోకిరీలు.. మద్యం మత్తులో వేధింపులు**

**40 మంది అదుపులోకి.. అంతా విద్యార్థులు, ఉద్యోగులే**

**తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారికి కౌన్సిలింగ్**

**తోకలు కట్‌చేస్తానని వార్నింగ్ ఇచ్చిన మల్కాజిగిరి సీపీ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** అది నగరంలోని దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్. సమయం మంగళవారం అర్ధరాత్రి 12 గంటలు. అప్పుడే ఓ మహిళ.. బస్సు కోసం నిరీక్షిస్తున్నట్లుగా అక్కడికి చేరారు. తాను ఎక్కాల్సిన బస్సు రాలేదన్నట్లుగా అటూ ఇటూ తిరిగారు. అంతే.. పలువురు పోకిరీలు బైక్‌లపై వచ్చి ఆమె చుట్టూ రౌండ్లు కొట్టడం మొదలుపెట్టారు. వెకిలిచేష్టలకు దిగారు. 'ఎంతకొస్తావ్? ఎటు వెళ్దాం?' అంటూ వేధించారు. ఇలా.. అర్ధరాత్రి 12 గంటలకు మొదలైన వేధింపులు.. తెల్లవారుజామున 3 గంటల వరకు కొనసాగాయి. వాటిని మౌనంగా భరించిన ఆ మహిళ అలాగే అక్కడ ఉన్నారు. అంతసేపయినా.. అటువైపు గస్తీ పోలీసులు ఒక్కరు కూడా రాలేదు. చివరకు 3 గంటల తర్వాత అటుగా వచ్చిన గస్తీ కానిస్టేబుల్.. ఆ మహిళ చుట్టూ ఉన్న పోకిరీల గుంపును చూసి అక్కడికి వెళ్లాడు. ఆ మహిళను చూసి షాకయ్యాడు. ఆపై వెంటనే ఆమెకు సెల్యూట్ చేశాడు. దీనిని చూసి అక్కడున్న పోకిరీలు షాకయ్యారు. ఎందుకంటే.. అక్కడ ఉన్నది మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి. ఇటీవలే కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుమతి.. తొలుత మహిళల భద్రతపై దృష్టి సారించారు. అందులో భాగంగా ఎక్కడెక్కడ అర్ధరాత్రి పోకిరీలు, ఆకతాయిలు, తాగుబోతులు మహిళలను వేధిస్తున్నారు, ఎక్కడ సమస్య తీవ్రంగా ఉందనే విషయంపై ఆరా తీశారు. సరూర్‌నగర్, చైతన్యపురి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పోకిరీల సమస్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దాంతో దిల్‌సుక్‌నగర్ బస్టాండు పరిసర ప్రాంతాల్లో మూడు రోజులపాటు రాత్రిపూట రెక్కీ నిర్వహించారు. సమస్య తీవ్రతను గుర్తించిన సీపీ.. మంగళవారం అర్ధరాత్రి దాటాక స్వయంగా రంగంలోకి దిగారు.

### నిద్రపోతున్న నిఘా..

ఒక సాధారణ మహిళగా స్పెషల్ ఆపరేషన్ నిర్వహించిన సుమతి.. పోలీసుల పెట్రోలింగ్ వైఫల్యాన్ని కళ్లారా చూశారు. పోకిరీల గుంపు రోడ్డుపై ఒక మహిళను ఇంతలా వేధిస్తున్నా.. గస్తీ పోలీసు వాహనాలు మచ్చుకైనా కనిపించకపోవడాన్ని గుర్తించారు. మూడు గంటలపాటు నిర్వహించిన సీక్రెట్ ఆపరేషన్‌లో మొత్తం 40 మంది పోకిరీలను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా.. ఎక్కువ మంది వివిధ ప్రాంతాల నుంచి ఉన్నత చదువులు, ఉద్యోగం కోసం నగరానికి వచ్చినవారుగా తేలింది. హాస్టళ్లలో ఉంటూ.. మద్యం, గంజాయికి అలవాటుపడి మత్తులో రోడ్డుపై తిరుగుతూ.. అర్ధరాత్రి మహిళలను వేధింపులకు గురిచేస్తున్నట్లు నిర్ధారించారు. వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చిన సీపీ.. ఇకపై అర్ధరాత్రి రోడ్డుపై అకారణంగా తిరిగినా, మద్యం, గంజాయి మత్తును మానుకోకపోయినా తోకలు కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. కాగా, సుమతి 2001లో కాజీపేట డీఎస్పీగా పనిచేస్తున్నప్పుడు కూడా అక్కడ ఇలాంటి స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి సంచలనం సృష్టించారు.

# నామినేటెడ్ కోలాహలం

### రాష్ట్రంలోని పలు కుల కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. వివిధ కుల కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత మారబోయిన రఘునాథ్ యాదవ్.. రాష్ట్ర యాదవ సహకార సంస్థ చైర్మన్‌గా నియామకం పొందారు. వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాది నర్సింగ్‌రావు నియమితులయ్యారు. అలాగే, తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్‌గా కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ నియమితులయ్యారు. వీరితోపాటు రాష్ట్రంలోని పలు కులాలు, వృత్తిపరమైన కార్పొరేషన్లకు ప్రభుత్వం చైర్మన్‌లను నియమించింది. అదేవిధంగా ఖమ్మం స్తంబాద్రి అర్బన్ డెవల్‌పమెంట్ అథారిటీ(సుడా) చైర్మన్‌గా పువ్వల దుర్గాప్రసాద్‌ను నియమించింది. ఈ నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం జారీ చేశారు.

# సలహాదారుగా శివధర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా నియమితులైన మాజీ డీజీపీ బి.శివధర్‌రెడ్డి బుధవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బాధ్యతలు స్వీకరించారు. పోలీసింగ్, లా అండ్ ఆర్డర్, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాద క ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రతకు సంబంధించి భద్రతా సలహాదారుగా శివధర్‌రెడ్డి వ్యవహరించ నున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఓఎస్డీ కమలాసన్ రెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే ఆయనకు కార్యాలయాన్ని కేటాయించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన తర్వాత శివధర్ రెడ్డి లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.

# జొన్న రైతులకు అండదండ

### బహిరంగ మార్కెట్‌లో వేలానికి ఇక స్వస్తి

### మొక్కజొన్న, జొన్న రైతులకు ప్రభుత్వం అండ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలోని అన్నదాతలకు ప్రభుత్వం మరోసారి భరోసానిచ్చింది. మొక్కజొన్న, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ప్రజలకు ఈ పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. సాధారణంగా ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తుంది. దీన్ని అదునుగా తీసుకుని మధ్యవర్తులు తక్కువ ధరకే దక్కించుకుని లాభపడుతుంటారు. ఈ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపోకూడదు.. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షోభంలో ఉన్న పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు పౌల్ట్రీ రైతులకు అవసర మైన మేరకు కూడా సరఫరా చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం పట్ల రైతులు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సివిల్ కోర్టులో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ

### మొబైల్ ఫోన్ల కొనుగోలులో అవినీతి ఆరోపణల సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని ఉత్తర్వులు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** అంగన్‌వాడీ సిబ్బందికి పోషణ్ అభియాన్ కింద అందించిన మొబైల్ ఫోన్ల కొనుగోలులో రూ.30 కోట్లకు పైగా అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఖాతాల ద్వారా జరుగుతున్న ప్రచారం అవాస్తవమని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వేసిన పరువు నష్టం దావాలో బీఆర్ఎసకు ఎదురుదెబ్బ తగిలింది. సీతక్క పిటిషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు అదనపు న్యాయమూర్తి పి.లక్ష్మీకుమారి తక్షణమే ఆ పోస్టులను తొలగించాలని మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చారు. అంగన్‌వాడీ సిబ్బంది కోసం ఒక్కో మొబైల్‌ను రూ.11,650 చొప్పున మొత్తం రూ.44.42 కోట్ల విలువ గల ఫోన్లు పూర్తి పారదర్శకంగా టెండర్లలో తక్కువ బిడ్ చేసిన వారికి కాంట్రాక్టు ఇచ్చినట్టు సీతక్క తరఫు న్యాయవాది కృష్ణకుమార్ తెలిపారు. బీఆర్ఎస్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో మాత్రం ఇందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని అవాస్తవ పోస్టులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీతక్క ప్రతిష్ఠకు భంగం కల్గిస్తున్నందున ఆ నిరాధార పోస్టులను తక్షణమే తొలగించడం తో పాటు మరోసారి ఈ విధమైన ప్రచారం చేయకుండా ఆదేశించాలని న్యాయవాది కోరారు. టెండర్ ప్రక్రియను పూర్తిగా పరిశీలించిన న్యాయస్థానం తక్షణమే ఈ పోస్టులను తొలగించాలని ఆదేశించడంతో పాటు ప్రతివాదులకు ఈ కేసుకు సంబంధించి నోటీసులు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. వచ్చే నెల 6వ తేదీకి కేసును వాయిదా వేసింది. కాగా బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంపై సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో రాహుల్ రాబంధు



**నెలనెలా రాహుల్‌గాంధీకి కప్పం కట్టి సీఎం పదవి రెన్యువల్ చేసుకుంటున్నారు**

**ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి**

**ధాన్యంలో తాలు తీస్తే నీ తోలు తీస్తారు..**

**పైసల బస్తాలు మోసే సన్నాసికి ఎరువుల బస్తాలు ఇచ్చే తెలివేది?**

**వరంగల్ డిక్లరేషన్ పేరిట రైతులకు దగా**

**ఒక్క ఊళ్లో పూర్తిగా రుణమాఫీ జరిగినా రాజకీయాల్లోంచి తప్పుకుంటా..**

**మేడిగడ్డను వాళ్లే బాంబులతో కూల్చారేమో!**

**'రైతు సంగ్రామ సదస్సు'లో కేటీఆర్ ఫైర్**

**ప్రజా దీవెన, వరంగల్ :** రాష్ట్రంలో రైతుబంధును బంద్ పెట్టి రాహుల్ బంధు తెచ్చారని.. రాహుల్‌గాంధీ ఖాతాల్లో నిధులు జమచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెన్యువల్ సీఎం అని.. నెలనెలా రాహుల్‌కు కప్పంకట్టి రెన్యువల్ చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. బుధవారం వరంగల్‌లో జరిగిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడారు. రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్ సభ పేరిట దొంగ హామీలు ఇచ్చారని, 34 హామీల్లో ఒక్కదానినీ ఇప్పటివరకు నెరవేర్చలేదని విమర్శించారు. "ఎకరాకు రూ.15 వేలు సాయం ఏది? అన్ని పంటలకు బోనస్ ఏది? రైతు కూలీలకు రూ.12వేలు, అసైన్డ్ భూములకు పట్టాలు, పంటల బీమా పథకంపై ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్‌గాంధీ ఎక్కడ సచ్చాడు? దేశం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలేసుకుంటే.. మనం నెత్తిమీద పెట్టుకున్నాం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

### నిరూపిస్తే.. రాజకీయాల్లోంచి తప్పుకుంటా..

ఏడాదికి మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. రైతులకు మూడు విడతల్లో రూ.30వేల కోట్లను ఎగ్గొట్టారని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలోని 22లక్షల మంది కౌలు రైతులకు రూ.37,500 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఏ ఒక్క ఊళ్లో పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగినట్లు నిరూపించినా తాను రాజకీయాల్లోంచి శాశ్వతంగా తప్పుకుంటానని కేటీఆర్ సవాల్ చేశారు. ఎనుముల రేవంత్‌రెడ్డి కాదని.. ఎగవేతల, ఏతుల రేవంత్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రూ.3.75 లక్షల కోట్లు అప్పు చేశారని, ఆ సొమ్మంతా ఏం చేశారని నిలదీశారు. హైకోర్టు తీర్పుతో కాళేశ్వరం అంశంలో ఇన్నిరోజులు కాంగ్రెస్ చెప్పింది అవాస్తవాలని తేలిందన్నారు. మేడగడ్డను కూడా ఆ సన్నాసులే ఏదో చేశారని, బాంబులు పెట్టి కూల్చారేమోనని వ్యాఖ్యానించారు.

### కాళ్లు పట్టుకోవద్దు.. కాంగ్రెస్ కాలర్ పట్టండి..

కేసీఆర్ హయాంలో కరోనా సమయంలో కూడా 7వేల కేంద్రాలను పెట్టి ధాన్యం కొనుగోలు చేశామని కేటీఆర్ చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కొనుగోలు చేయడం లేదని నిలదీశారు. "రైతులు ఎవరి కాళ్లు పట్టుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా.. కాళ్లు పట్టుకోవద్దు.. కాంగ్రెస్ కాలర్ పట్టండి.. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి. అలాగైతేనే రైతులకు మంచి రోజులు వస్తాయి. కొనుగోలు కేంద్రాల్లో రైతుల పంటల్లో తాలు తీస్తే.. రేవంత్‌రెడ్డీ రైతులు నీ తోలు తీస్తారు.. యాది పెట్టుకో నా కొడకా!! మక్కలు కొనుగోలు చేయకపోతే కాంగ్రెస్ వెయ్యి ముక్కలు అవుతుంది" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### మంత్రులను ఉరికించి కొడతారు: ఎర్రబెల్లి

మంత్రులు, ఎమ్మెల్యేలు రైతు మేళాలు నిర్వహించడం కాదని... దమ్ముంటే వ్యవసాయ మార్కెట్లకు, రైతుల కల్లాల వద్దకు రావాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సవాల్ చేశారు. రైతులు ఉరికించి కొడతారని పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్‌ది రాబందు పాలన అని, రైతుల కన్నీటిలో రేవంత్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని మాజీమంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే దేవాదుల పూర్తి చేయాలని కాంగ్రెస్ సర్కారును ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

### నాలుగు తీర్మానాలకు ఆమోదం

2022 మే 6న కాంగ్రెస్ ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్‌ను వెంటనే నెరవేర్చాలంటూ బీఆర్ఎస్ వరంగల్ హంటర్‌రోడ్డులోని బీవీసకే మైదానంలో రైతు సంగ్రామ సదస్సును నిర్వహించింది. సదస్సులో నాలుగు తీర్మానాలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మృతి చెందిన వెయ్యిమంది రైతు కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం ఇవ్వాలని.. వరంగల్ డిక్లరేషన్‌లోని 34 హామీలను వెంటనే అమలు చేయాలని.. రైతులు పండించిన పంటలన్నింటికీ క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని తీర్మానాలు చేశారు. రైతులందరికీ రుణమాఫీ చేసి, రైతుబంధు సక్రమంగా ఇవ్వాలని తీర్మానాన్ని ఆమోదించారు. సదస్సుకు కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎడ్లబండ్లపై వచ్చి ఆకట్టుకున్నారు.

---

# రైతు సంగ్రామం కాదు.. బీఆర్ఎస్ ఆక్రోశ సభ

**ప్రజలు అసహ్యించుకునేలా కేటీఆర్ వ్యాఖ్యలు.. ఆ సమావేశంలో రైతులే లేరు.. అందరూ కార్యకర్తలే..!**

**అన్నదాతలకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది**

**నిప్పులు చెరిగిన మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వరంగల్‌లో నిర్వహించినది 'రైతు సంగ్రామ సదస్సు' కాదని.. అధికారం కోల్పోయిన వారి ఆక్రోశ సభ మాత్రమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భవిష్యత్తులోనూ అధికారం దక్కదనే భయం, తీవ్ర నిరాశతోనే కేటీఆర్ తెలంగాణ ప్రజానీకం అసహ్యించుకునేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు రైతు సంక్షేమాన్ని విస్మరించి.. నేడు రాజకీయ మైలేజీ కోసం మాటల దాడులకు దిగడం వారి నిస్సహాయతకు నిదర్శనమని బుధవారం ఓ ప్రకటనలో మంత్రి ఎద్దేవా చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన చోట రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకోవడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమేనని మండిపడ్డారు. ఈ సమావేశంలో రైతులు లేరని కేవలం పార్టీ కార్యకర్తలే హాజరయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం పంట నష్టపరిహారం కింద ఎకరాకు రూ.10వేల చొప్పున సాయం అందిస్తున్నామని, నెలకు సగటున రూ.5,500 కోట్లకు పైగా రైతుల కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నెలకు రూ.2,533 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. తెలంగాణ రైతులు నిజాన్ని గుర్తించి తగిన సమాధానం ఇస్తారని మంత్రి స్పష్టం చేశారు. కాగా ఖమ్మం జిల్లా గువ్వలగూడెంలో నిర్వహించిన 'ప్రజాపాలన – ప్రజాదర్బార్'లో ఆయన ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ దివాకరతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. భూ సమస్యలను 'భూ భారతి' ద్వారా ప్రక్షాళన చేస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను రాబోయే 35 రోజుల్లో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏం కష్టపడ్డారని రూ.లక్షల కోట్లు సంపాదించారు అని కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న మీరు వారికి ఏం చేసారో చెప్పాలని పొంగులేటి కేసీఆర్‌ను, కేటీఆర్‌ను ప్రశ్నించారు.

---

# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ ప్రాపగాండా

**141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా**

**95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం**

**రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

---

# ప్రభుత్వ భూములు కబ్జా అవుతుంటే..సీఎం రేవంత్‌రెడ్డి నిద్రపోతున్నారా..?

### నాదర్‌గుల్ కాసుబాగ్ కంచలోని రైతులకు న్యాయం చేయండి: హరీశ్‌రావు



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్ కాసుబాగ్ కంచలోని వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూమిని, ఆ ప్రాంతంలోని చెరువును రియల్ ఎస్టేట్ మాఫియా కబ్జా చేస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి నిద్రపోతున్నారా..? అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆ భూములను కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ మాఫియా దాడులు, పోలీసుల వేధింపుల నుంచి తమను రక్షించాలని కోరుతూ పలువురు రైతులు బుధవారం హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిశారు. కబ్జా చేసిన భూమిలో కంచెలు వేశారని, పక్కనే ఉన్న తమ వ్యవసాయ భూముల్లోని బోర్లను ధ్వంసం చేశారని, దాడుల్లో తాము గాయపడ్డామని పేర్కొంటూ.. అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను రైతులు హరీశ్‌రావుకు చూపించారు. హరీశ్‌రావు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతూ.. ప్రభుత్వ సీలింగ్ భూములకు కలెక్టర్, ఆర్డీవోలే కస్టోడియన్లుగా ఉంటారని, ఇది ప్రభుత్వ భూమి అని సుప్రీంకోర్టులో అధికారులే ఫైల్ చేశారన్నారు. ఇప్పుడు ప్రైవేట్‌వాళ్లు కంచెలు వేస్తుంటే మీరెందుకు మౌనంగా ఉన్నారని అడిగారు. ముదిరాజ్‌లకు చెరువులో చేపలు పట్టుకునే హక్కును కల్పించి, చెరువుకు వెళ్లే ఫీడర్ ఛానళ్లను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గుడిలో పూజలు చేసుకునేందుకు ప్రజలను అనుమతించాలని అధికారులను హరీశ్‌రావు కోరారు. ఎమ్మార్వోతోనూ ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.

### నిధులివ్వకుండా చైర్మన్లను నియమిస్తే ప్రయోజనమేంటి?

కార్పొరేషన్ పదవులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ.. నిధులు విడుదల చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డి చూపడంలేదని, నిధులే ఇవ్వకుండా చైర్మన్లను నియమిస్తే ఏం ప్రయోజనమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కార్పొరేషన్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి ఏం సాధిస్తారని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన నిలదీశారు.

---

# కేటీఆర్‌ది దురహంకారం

### ఓటములు, కుటుంబ కలహాల నిరాశలో రాహుల్, రేవంత్‌లపై అడ్డగోలు వ్యాఖ్యలు

### క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిలపై వరంగల్ సభలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు తీవ్రంగా తప్పుపట్టారు. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వరుస ఓటములు, కుటుంబ కలహాలతో నిరాశలో కూరుకుపోయిన కేటీఆర్.. రాహుల్ గాంధీని దూషించడమే పనిగా పెట్టుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. హుస్నాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులకు బేడీలు వేయించిన, మల్లన్నసాగర్, గౌరవెల్లి ముంపు బాధితులపై అర్ధరాత్రి లాఠీచార్జి జరిపించిన చరిత్ర బీఆర్ఎసదని మండిపడ్డారు. వరంగల్ సదస్సులో కేటీఆర్ కేటీఆర్ వ్యాఖ్యలు ఆయన దురహంకారానికి నిదర్శనమని మంత్రి సీతక్క మండిపడ్డారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలపై వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, "కేటీఆర్ జాగ్రత్త.. సీఎం రేవంత్‌రెడ్డిపై నోరు పారేసుకుంటే ఊరుకోబోం. రైతులను దగా చేసిన నీచ చరిత్ర మీదే.." అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

### రాహుల్‌ను విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు: మహేశ్‌గౌడ్

కేటీఆర్ ఒక 420 అని, పాస్‌పోర్టు కుంభకోణం నుంచి భూముల స్కాం వరకు ఆయన కుటుంబమే ఉందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. రాహుల్, రేవంత్‌లను విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. తిట్లతో రాజకీయాలు చేసే పార్టీలు, నాయకులు నిలబడరని.. వచ్చే ఎన్నికల్లో కేటీఆర్ ఎమ్మెల్యేగా కూడా గెలవరని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆత్మహత్య చేసుకున్న ఒక్క రైతు కుటుంబాన్నీ పరామర్శించని కేటీఆర్.. ఇప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు. రేవంత్‌పై దిగజారుడు భాష మాట్లాడుతున్న కేటీఆర్‌పై ఇక తామూ దిగజారుడు భాషే మాట్లాడతామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. హరీశ్‌రావుకంటే గొప్పోడు అనిపించుకునేందుకు కేటీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ విమర్శించారు.

---

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు,ఎంపి వంశీకృష్ణ

**సెద్దపల్లి,మే6 :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ వంశీకృష్ణ, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఎంపీ వంశీకృష్ణ. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిందని... నిరుద్యోగులకు ఉపాధి కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కష్టపడితే ఫలితం ఉంటుందని.. ప్రతి ఒక్కరు కష్టపడి ఉద్యోగాలు సాధించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు స్కిల్స్ నేర్చుకుని ఉపాధి అవకాశాలు పొందొచ్చని అన్నారు. రాష్ట్రంలో మరో 120 కొత్త స్కిల్ సెంటర్లు రాబోతున్నాయని... 15 వేల నుంచి 20 వేల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. కాలానికి అనుగుణంగా స్కిల్స్ అవసరమని.. అలాంటి స్కిల్స్ ఉంటేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు ఎంపీ వంశీకృష్ణ. ప్రభుత్వం తరఫున మంచిర్యాల జిల్లాలో కూడా ఒక జాబ్ మేళా నిర్వహించాలని కోరుతున్నానని అన్నారు ఎంపీ వంశీకృష్ణ. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..యువత ను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఈ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పరిశ్రమల్లో జాబ్స్ కావాలంటే నైపుణ్యం ఉండాలని.. లేకపోతే పెంచుకోవాలి..అందుకే ముందుగా స్కిల్స్ నేర్చుకోవాలని అన్నారు.

---

# ప్రభుత్వ మౌనం ప్రమాదకరం

### ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు.. రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య – ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాధ్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. . రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

# తమిళనాడు 'రాజకీయం'

**ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలాన్ని చూపించాలన్న అర్లేకర్.. విజయ్ ప్రమాణంపై అస్పష్టత**

**118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి**

**మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన**

**పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం**



చెన్నై, మే 6 : టీవీకే అధినేత విజయ్‌కు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఝలక్ ఇచ్చారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 108 స్థానాలు దక్కించుకుని అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. అయితే.. అధికారంలోకి వచ్చేందుకు అవసరమైన సంఖ్యాబలం లేకపోవడంతో ముందు మెజారిటీ చూపించాలని గవర్నర్ తేల్చి చెప్పారు. గవర్నర్ అర్లేకర్‌తో బుధవారం సాయంత్రం విజయ్ భేటీ అయ్యారు. తన సహచరులైన బుస్సీ ఆనంద్, అధవ్ అర్జున, సెంగోట్టయ్యన్ తదితరులతో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లిన విజయ్.. తమ పార్టీ నుంచి గెలిచిన 107(విజయ్ రెండు స్థానాల్లో గెలిచారు) మంది ఎమ్మెల్యేల జాబితాను అందించారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల వివరాలను అందించాలని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో విజయ్ సందిగ్ధంలో పడ్డారు. మరోవైపు.. టీవీకేకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించినా 113 మంది ఎమ్మెల్యేలే విజయ్‌కు మద్దతుగా నిలిచినట్టయింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118ని చేరుకునేందుకు మరో ఆరుగురు ఎమ్మెల్యేల అవసరం ఏర్పడింది. ఫలితంగా గురువారం.. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని ముందుగా నిర్ణయించున్నప్పటికీ.. సంఖ్యా బలం లేకపోవడం, గవర్నర్ ఆ విషయాన్నే ప్రస్తావించడంతో ప్రమాణస్వీకార ఘట్టం సందేహంగా మారింది. మరోవైపు నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# బద్ధశత్రువులు ఏకమయ్యేనా !

**నేటి విజయ్ ప్రమాణ స్వీకారం వాయిదా**

**తమిళనాట మారుతున్న రాజకీయ సమీకరణాలు**

**ఏకమవుతున్న డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు**

**చెన్నై:** తమిళనాడులో టీవికే ప్రభుత్వం ఏర్పాటుపై ఓవైపు సస్పెన్స్ కొనసాగుతుండగా, మరోవైపు తమిళనాడు 16వ శాసనసభ (2021-26)ను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకల్ బుధవారంనాడు రద్దు చేశారు. ఈనెల 5 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. బలనిరూపణకు అవసరమైన మద్దతు లేఖలు అందించని కారణంగా విజయ్ పార్టీని కూడా గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించలేదు. దీంతో నేటి విజయ్ ప్రమాణం రద్దయ్యింది. మరోవైపు డిఎంకె పార్టీలు అనూహ్యంగా రంగంలోకి దిగాయి. కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు చర్చలు మొదలు పెట్టినట్లు సమాచారం. దీంతో వారి బలం 120కి ఉన్నట్లుగా సామాచరం. ఇందులో కాంగ్రెస్, బిజెపిలను దూరం పెట్టాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు ఈనెల 7న ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజయ్ సారథ్యంలోని టీవీకే ఆలోచనగా ఉంది. ఇందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ప్రమాణస్వీకారం మరింత జాప్యమయ్యే అవకాశం ఉంది. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను విజయ్ కలిశారు. కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి కోరారు. అయితే విజయ్ చూపిన సంఖ్యాబలంతో గవర్నర్ సంతృప్తి చెందలేదు. ప్రభుత్వం ఏర్పాటు టీవీకేకు తగినంత సంఖ్యాబలం లేదని భావించిన గవర్నర్ 118 మంది సభ్యులు సమకూరిన తర్వాత రావాలని సూచించినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల్లో టీవీకే 108 చోట్ల గెలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది సభ్యుల బలం సంపాదించలేకపోయింది. డీఎంకేతో పొత్తులో భాగంగా 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ విజయ్‌కు మద్దతు ప్రకటించింది. విజయ్ గెలిచిన రెండు సీట్లలో ఒక సీటును మినహాయిస్తే టీవీకే సంఖ్యాబలం 112కు చేరుకుంది. దీంతో మరో ఆరుగురి మద్దతు టీవీకేకు అవసరమైంది. ప్రస్తుతం టీవీకేకు ఎవరు మద్దతు ఇవ్వనున్నారనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. విజయ్‌కు మద్దతిచ్చే అవకాశాలను అన్నాడీఎంకే బుధవారంనాడు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఎడప్పాడి పళనిస్వామి నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలు సమావేశమై టీవీకేకు సపోర్ట్ ఇవ్వరాదని నిర్ణయించారు. డీఎంకే భాగస్వామ్య పార్టీ అయిన వీసీకే మద్దతును టీవీకే కోరినప్పటికీ ఆ పార్టీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వీసీకేకు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. టీవీకే ఆహ్వానం అందినప్పటికీ డీఎంకే భాగస్వాములుగా ఉన్న వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లిం లిగ్ పార్టీలు టీవీకేకు సపోర్ట్ నిరాకరించాయి. ఈ పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌ను కలుసున్నారు. అనంతరం డీఎంకేకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన ఆరుగురు ఎమ్మెల్యేల బలాన్ని టీఎంసీ ఎలా కూడగట్టనుందనేది సస్పెన్స్‌గా మారింది.

# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

**మంత్రివర్గంలో నితీశ్ తనయుడు నిశాంత్**

**పాట్నా:** బీహార్‌లో ఈనెల 7న గురువారం కీలక మంత్రివర్గ విస్తరణ జరుగనుంది. గాంధీ మైదానంలో పెద్దఎత్తున ప్రమాణస్వీకార కార్యాక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. జేడీయూ నేతలు మంగళవారం రాత్రి జరిపిన సమావేశంలో ప్రభుత్వంలో చేరాలని నిశాంత్‌ను ఒప్పించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి పాట్నా వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహా, జేడీయూ నేతలు ప్రస్తుతం 7 సర్క్యులర్ రోడ్డులోని నితీశ్ కుమార్ నివాసంలో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో మంత్రుల తుది జాబితాను ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. చాలాకాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న నిశాంత్ ప్రభుత్వంలో చేరేందుకు కూడా తొలుత నిరాకరించారు. అయితే మంగళవారంనాడు జరిగిన జేడీయూ సమావేశంలో సీనియర్ నేతలు ఆయనను ప్రభుత్వంలో చేరేందుకు ఒప్పించినట్టు తెలిసింది. ప్రభుత్వంలో ఆయన చేరడం పార్టీకి, రాష్ట్రానికి కూడా కీలకమని నచ్చచెప్పినట్టు సమాచారం. నిశాంత్ ప్రస్తుతం ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు, నితీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల ఫీడ్‌బ్యాక్‌ను సేకరించేందుకు పలు జిల్లాల్లో 'బిహార్ గుడ్‌విల్ యాత్ర' జరుపుతున్నారు. ఆయన గత మే 8న లాంఛనంగా జేడీయూలో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఆయనకు సభ్యత్వాన్ని అందజేశారు. కాగా, బిహార్ మంత్రివర్గ విస్తరణలో 27 మందికి చేటు కల్పించనున్నారు. బీజేపీ నుంచి 12 మంది, జేడీయూ నుంచి 11 మంది, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నుంచి ఇద్దరు, హెచ్ఏఎం, ఆర్ఎల్ఎస్‌పీ నుంచి చెరొకరికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నారు.

# సీఈసీ నియామకంలో సీజే తొలగింపు కేసు

**విచారణ వాయిదా కుదరదన్న సుప్రీం**

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యత్వాన్ని తొలగించిన కేసుపై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. కాగా ఈ అప్పీల్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. తాను 'శబరిమలలో మహిళల ప్రవేశం' కేసును పర్యవేక్షిస్తున్నందున ఈ కేసును కొద్ది రోజుల పాటు వాయిదా వేయాలని కేంద్రం తరఫు వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానాన్ని కోరారు. కాగా తుషార్ మెహతా అభ్యర్థనను జస్టిస్ దీపాంకర్ దత్త తిరస్కరిస్తూ.. ఈ పిటిషన్‌పై విచారణ అత్యంత ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. చాలా రోజుల క్రితమే విచారణ తేదీని ఖరారు చేశామని.. ఇప్పుడు వాయిదా వేయడం కుదరదని స్పష్టం చేశారు. శబరిమల కేసును అసలు విచారించక పోవడమే మంచిదని మంగళవారం 9మంది న్యాయమూర్తుల ధర్మాసం చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. సీఈసీ, ఈసీ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) స్థానంలో కేంద్ర మంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ కేంద్రం చట్టం చేసింది. అయితే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసి కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలమైన అధికారులను ఎన్నికల అధికారులుగా నియమించుకునే అవకాశం ఉందని పలువురు ఆందోళన లేవనెత్తారు. ఈ చట్టం కింద జరిగిన నియామకాలను సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం వాటిపై విచారణ కొనసాగుతోంది.

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

**నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక**

**కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి :** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ పక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు పక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టీవీకేకు తమిళ కాంగ్రెస్ మద్దతు

**ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ ప్రకటన**

**తిరుచ్చి సీటును వదులుకోబోతున్న విజయ్**

**ఆ స్థానంలో త్రిష పోటీ అంటూ సోషల్ మీడియా కూత**

**చెన్నై:** తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టీవీకే పార్టీకి కాంగ్రెస్ అధికారిక మద్దతు ప్రకటించింది. బేషనరతుగానే ఈ మద్దుతును తెలిపింది. విజయ్ కోరకముందే కాంగ్రెస్ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎక్కడ అన్నడిఎంకెను కలుపుకుంటారో అన్న భయం కాంగ్రెస్‌లో ఉంది. అందుకే విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతు తెలుపుతూ ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. మతతత్వ శక్తులను కూటమిగా దూరంగా ఉంచాలనే ప్రధాన లక్ష్యం తోనే ఈ మద్దతు ఇస్తున్నట్లు గిరీశ్ చోడంకర్ వెల్లడించారు. తమిళనాడులో లౌకిక, అభ్యుదయ, సంక్షేమ ప్రభుత్వాన్ని అందించడమే తమిళనాడు ప్రజల తీర్పు ఉద్దేశమని గిరీశ్ వ్యాఖ్యానించారు. కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే కాకుండా భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లోనూ టీవీకేతో కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో తమిళనాడులో కొత్త రాజకీయ సమీకరణాలకు కాంగ్రెస్- టీవీకే పొత్తు తెరలేపినట్లు అయ్యింది. తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు అందించాలని భారత జాతీయ కాంగ్రెస్‌ను అధికారికంగా కోరారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో టీవీకేకి తమ పూర్తి మద్దతు అందించాలని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ శాసనసభ పక్షం నిర్ణయించాయి. భారత రాజ్యాంగంపై విశ్వాసం లేని ఏ మతతత్వ శక్తులను కూడా ఈ కూటమిలో చేర్చుకోకుండా టీవీకే దూరంగా ఉంచాలి. ఈ షరతుపైనే మా మద్దతు ఆధారపడి ఉంటుంది. రాబోయే సంవత్సరాల్లోనూ, దశాబ్దాల్లోనూ పెరియార్ సామాజిక న్యాయ ఆదర్శాలకు, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ ఆదర్శాలకు దృఢమైన నిబద్ధతతో కట్టుబడి ఉంటాం. తమిళనాడులో పెరుంతలైవార్ కామరాజ్ హయాం నాటి రోజులను తిరిగి తీసుకురావడానికి టీవీకే, తమిళనాడు కాంగ్రెస్ మధ్య ఏర్పడిన ఈ కూటమి కృషి చేస్తుంది' అని ప్రకటనలో కాంగ్రెస్ ప్రస్తావించింది. ఇకపోతే టివికె గురువారం ప్రభుత్వ పగ్గాలు చేపట్టనుంది. ఈ క్రమంలో టాలీవుడ్, కోలీవుడ్‌లో గ్లామర్‌కు ప్రతీకగా నిలిచిన త్రిషా కృష్ణన్ రాజకీయ రంగప్రవేశం చేయ-బోతుందా? ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. టీవీకే అధినేత విజయ్ తీసుకోబోతున్న నిర్ణయాలు, జరుగుతున్న అంతర్గత చర్చలు ఈ ఊహాగానాలకు మరింత ఊపునిస్తున్నాయి. అద్భుతమైన రాజకీయ అరంగేట్రంతో తిరుచిరాపల్లి(తిరుచ్చి) ఈస్ట్, పెరంబూర్ నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించిన విజయ్.. ఇప్పుడు ఒకచోట రాజీనామా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆయన తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేసి, పెరంబూర్ నియోజకవర్గాన్ని అట్టిపెట్టుకోనున్నట్టు తెలుస్తోంది. ఖాళీఅయ్యే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్న దానిపై టీవీకేలో చర్చలు జోరందుకున్నాయి. అంతకంటే ముఖ్యంగా సోషల్ మీడియాలో పెద్ద డిబేట్సే నడుస్తున్నాయి. టీవీకే ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియదు గానీ.. సోషల్ మీడియాలో నెటిజన్లు మాత్రం బైపోల్ టికెట్ త్రిషకే అని కమిట్ అయిపోతున్నారు. సీఎం అవుతానంటూ గతంలో త్రిష కామెంట్స్ చేయడం.. ఇప్పుడు త్రిష రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లుగా చెబుతున్న విజయ్ పార్టీ టీవీకే గెలుపొందడం.. విజయ్ పోటీ చేసిన రెండింటిలో ఒక చోట బైపోల్ వచ్చే అవకాశం ఉండటం.. వెరసి పరిస్థితులన్నీ త్రిష తన కలను నెరవేర్చుకునేందుకు సహకరిస్తున్నాయా? అని నెట్టింట పెద్ద చర్చే నడుస్తోంది. ప్రస్తుతానికి త్రిష తాను కలగన్నట్లుగా సీఎం అయ్యే అవకాశం లేదుగానీ.. విజయ్ తిరుచ్చి స్థానానికి రాజీనామా చేస్తే మాత్రం.. ఆ స్థానాన్ని త్రిషకు ఇస్తారని.. ఆమెను గెలిపించుకుని ప్రభుత్వంలో కీలక పోస్ట్ ఇస్తారనే ప్రచారమైతే జోరుగా సాగుతోంది. మొత్తంగా.. త్రిష నిజంగానే ఎన్నికల బరిలోకి దిగుతుందా? టీవీకే ప్రభుత్వంలో కీలక పాత్ర షోషిస్తుందా? లేక ఇవన్నీ కేవలం ఊహాగానాలుగానే మిగిలిపోతాయా? అన్నది తేలాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

# సినిమా పేరుతో 25 లక్షల మోసం

**సంగీత దర్శకుడు పలాశ్ మచ్చల్‌పై కేసు**

**ముంబయి :** ప్రేమపేరుతో టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ను మోసం చేసిన ప్రముఖ సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ పై మహారాష్ట్రలోని సాంగ్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. స్మృతి మంధాన స్నేహితుడు విజ్ఞాన్ ప్రకాశ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ పరిణామం చోటుచేసుకుంది. విజ్ఞాన్ ప్రకాశ్ తన ఫిర్యాదులో పలాశ్ ముచ్చల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక సినిమా ప్రాజెక్టు కోసం పలాశ్ తన వద్ద నుంచి రూ. 25 లక్షలు తీసుకున్నారని, అయితే ఆ తర్వాత తనను మోసం చేశారని విజ్ఞాన్ పేర్కొన్నారు. గత ఏడాది నవంబరు 22న ఈ విషయంలో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ సమయంలో పలాశ్ తన కులాన్ని ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని ఫిర్యాదులో వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సాంగ్లీ పోలీసులు పలాశ్ ముచ్చల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసును విచారిస్తున్నారు. దీనిపై పలాశ్ ముచ్చల్ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. పలాశ్ ముచ్చల్ వ్యక్తిగత జీవితం కూడా గత కొంతకాలంగా వార్తల్లో నిలుస్తోంది. ఆయన, క్రికెటర్ స్మృతి మంధాన మధ్య నిశ్చితార్థం జరిగి, పెళ్లి కూడా ఎ÷-లాన్ అయినప్పటికీ అనూహ్యంగా అది రద్దయినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై అప్పట్లో సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. వాటిపై స్పందించిన పలాశ్, ఆధారాలు లేని వార్తలను నమ్మవద్దని, తన వ్యక్తిగత జీవితంపై అనవసర వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొన్నారు. అయితే తాజాగా నమోదైన అట్రాసిటీ కేసుతో పలాశ్ ముచ్చల్ చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు చెబుతున్నారు.

# యూపిలో దారుణ ఘటన

**బాలుడిపై అత్యాచారం హత్య**

**దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు**

**లక్నో :** ఓ కామాంధుడిని ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు కాల్చి చంపేశారు. ఏడేళ్ల బాలుడిపై హత్యాచారం కేసులో ఎన్‌కౌంటర్ చేశారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లగా పోలీసులపై దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా కామాంధుడు హతమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. మంగళవారం నాడు హర్దోయ్ జిల్లా మతియమౌలోని మొక్కజొన్న పొలంలో ఏడేళ్ల బాలుడి మృతదేహం లభ్యమైంది. చిన్నారిని అపహరించిన మెహనూర్ (32) అత్యాచారం చేశాడు. అనంతరం హత్య చేసి మృతదేహాన్ని అక్కడే పడేశాడు. ఈ నేరాన్ని లైంగిక దాడిగా కాకుండా డబ్బుల కోసం చేసిన కిడ్నాప్‌గా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఈ మేరకు దొంగిలించిన సిమ్ కార్డు సహాయంతో బాధిత కుటుంబానికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. అయితే, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మేరకు మెహనూర్‌పై రూ.50 వేల రివార్డును పోలీసులు ప్రకటించారు. అయితే, హర్దోయ్ జిల్లా మల్లావన్ ప్రాంతంలో నిందితుడు మెహనూర్ ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. అతన్ని పట్టుకునేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్త బృందాలు రంగంలోకి దిగాయి. నిందితుడు ఉన్న ప్రాంతానికి చేరుకుని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశాయి. ఈ సందర్భంగా మెహనూర్ ఏకంగా పోలీసులపైకే కాల్పులకు తెగపడ్డాడు. కామాంధుడి దాడిలో సీనియర్ ఎస్ఓజీ అధికారి రాజేశ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు కూడా ఎదురుకాల్పులు జరపగా.. మెహనూర్ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ తెలిపారు. అతని మృతదేహం వద్ద రెండు తుపాకులు దొరికినట్లు వెల్లడించారు. నిందితుడిని కన్నౌజ్ జిల్లావాసిగా గుర్తించినట్లు చెప్పారు. అతనికి నేర చరిత్ర ఉందని.. పలు జిల్లాల్లో దాదాపు పన్నెండు కేసులు మెహనూర్‌పై నమోదైనట్లు ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






**సూర్యాపేట, ప్రజాదీవెన :** రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మార్కెటింగ్, అనుబంధ శాఖలు ఉద్యాన పట్టు పరిశ్రమ, పశు సమర్థక శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో మూడవ రోజు రైతులకు అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగు విధానాలు మరియు ప్రభుత్వ పథకాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా, అకాల మరణం సంభవిస్తే కుటుంబానికి అండగా రైతు భీమా పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించడంతో పాటు సన్న బియ్యం పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. సూర్యాపేటలో నూతనంగా భూ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. భూసార పరీక్షల నివేదిక ఆధారంగా ఏ భూమిలో ఏ పంట వేస్తే అధిక దిగుబడి వస్తుందో వ్యవసాయ అధికారులు సూచిస్తారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మరియు ఖర్చు తగ్గింపులో భాగంగా నానో యూరియా వినియోగం పై రైతుల్లో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఒకే రకమైన పంటలు వేయకుండా, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని కోరారు. రైతులను నిలువునా ముంచే నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్, పోలీసులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, రైతులు కూడా గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. సమాజంలో ప్రతి ఒక్కరు రైతు పండించే ఆహారం మీదనే ఆధారపడి జీవిస్తున్నారని, అందుకే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను, ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్యాపేట మార్కెట్ లో మొక్కజొన్న పంట అమ్మకాలు చేసుకునేలా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో వరితో పాటు రైతులకు లాభసాటి తెచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ఆయిల్ ఫామ్, కూరగాయల సాగుపై జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతుల కోసం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం రూ.5/- లకె భోజనం ఏర్పాటు చేసిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీని కలెక్టర్ అభినందించారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న ధాన్యానికి రూ.500బోనస్, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అని కొనియాడారు. మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట మార్కెట్లో మామిడి మార్కెట్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేస్తున్నారని త్వరలోనే పేట మార్కెట్ లో మామిడి మార్కెట్ ప్రారంభం కాబోతున్నట్లు వెల్లడించారు సూర్యాపేటలో రూ.33కోట్లతో నిర్మించి నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూరగాయల రైతుల కోసం రూ.31లక్షలతో మరమ్మతులు పూర్తి చేసి త్వరలోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదిగా ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్, వెటర్నరీ డిడి శ్రీనివాస్, జిల్లా అగ్రికల్చర్ అధికారి నాగయ్య, కెవికె సైంటిస్ట్ నరేష్ సెక్రెటరీ ముకురం ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలి

## నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ అప్పీల్




**ప్రజా దీవెన, నల్లగొండ:** ప్రజా పా ల న ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4 నుండి నిర్వహి స్తున్న రైతు వారోత్సవంలో భాగం గా రైతులకు వివిధ అంశాలపై అవ గాహన కల్పించే క్రమంలో మూడ వ రోజైన బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్ రైతు వేదికలో జిల్లా సహకార శాఖ ఆ ధ్వర్యంలో నిర్వహించిన అవగాహ న సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు డిమాండ్ ఉన్న పంటలు పండించా లని, ప్రత్యేకించి ఆయా భూముల కు అనుకూలంగా ఉండే పంటలు పండిస్తే అధిక దిగుబడులతో పా టు, అధిక లాభాలు సాధించవచ్చ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాయి ల్ హెల్త్ కార్డులను మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించిందని, ఆ యా గ్రామాలలోని భూములకు అ నుగుణంగా పంటలు వేసేందుకు జి ల్లా యంత్రాంగం తరుపున అవసర మైతే ఒక డ్రైవ్ లా భూముల సార వంతం పరిశీలించడం జరుగుతుం దని తెలిపారు. పండిన పంటకు పూర్తిస్థాయిలో లాభం వచ్చినప్పు డే రైతు అలాంటి పంటల వైపు మొగ్గు చూపుతాడని, మార్కెట్ సౌ కర్యం కల్పించాల్సిన బాధ్యత ప్ర భుత్వం పై ఉ ంటుందని అన్నారు. రైతులు ఒకే పంటను పండించకుం డా అన్ని రకాల పంటలు పండిం చాలని, ప్రస్తుత వ్యవసాయ పద్ధ తులు, కొత్తగా వస్తున్న మార్పులపై దృష్టి సారించి మారుతున్న పరిస్థి తులకు అనుకూలంగా పంటలు పండించాలని చెప్పారు. ముఖ్యంగా పంటల సాగుతో పా టు, పండించిన పంటల ద్వారా అ ధిక లాభాలు పొందేందుకు ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌక ర్యాలు వినియోగించుకొని పంట లు నిల్వ చేసుకోవడం ద్వారా ఎ క్కువ ఆదాయం పొందవచ్చని అ న్నారు. వ్యవసాయంలో మార్పు లు చేసుకోవాల్సిన అవసరం ఎం తైనా ఉందని ఈ సందర్భంగా ఆ యన చెప్పారు. వరిలో ఎల్లప్పు డూ దొడ్డు బియ్యం కాకుండా, డి మాండ్ ఉన్న సన్న బియ్యం ఇతర రకాల ధాన్యాన్ని పండించాలని రై తులకు సూచించారు. రైతు సశీక్షే మంలో భాగంగా తిప్పర్తి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఉ న్న భూమిని రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు సుముఖవ్యక్తం చేసిన నేపథ్యంలో నాబార్డ్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుం టామని కలెక్టర్ చెప్పారు. జిల్లా కేం ద్ర సహకార బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలకు ఎలాంటి పాస్ పుస్తకా లు లేకుండా ఆన్లైన్లో భూభారతి వి వరాల ఆధారంగా లోన్లు మం జూ రు చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఈఓను ఆదేశించారు. నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగో లు సమస్య పరిష్కారానికి కృషి చే స్తున్నామని, ధాన్యం సేకరణను త్వరలోనే పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. రైస్ మిల్లర్లు, లారీ లు,వర్షం, తదితర కారణాలవల్ల కొనుగోలులో కొద్దిపాటి జాప్యం ఏ ర్పడిందని, మిల్లర్లు,హమాలీలు త దితర సమస్యలను రాష్ట్ర పౌర స రఫరాల శాఖ మంత్రి ,ఆర్ అండ్ బిశాఖ ఆమాత్యులతో మాట్లాడి చర్చించి సమస్యలన్నీ అధిగమిం చడం జరిగిందని తెలిపారు. ప్రస్తు తంధాన్యం తరలించేందుకు 900 లారీలు ఏర్పాటు చేయడం జరిగిం దని, కేవలం 20 రోజులలో 3 లక్షల ఇరవై వేల మెట్రిక్ టన్నుల ధాన్యా న్ని కొనుగోలు చేయడం జరిగింద ని, ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులు, సిబ్బంది తో టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫ రెన్స్, సమీక్షలు నిర్వహిస్తున్నా మ ని, ధాన్యం సేకరణ వేగవంతం చే సేందుకు చర్యలు తీసుకుంటు న్నామని, ప్రస్తుతం మిల్లులలో అ న్లోడింగ్ సమస్య లేదని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీని వాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం రైతులకు సహకార శాఖ సొసైటీల ద్వారా అందించే పథకా లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, ధాన్యం కొనుగో లు పై రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి తో పాటు ,జిల్లా కలెక్టర్ ప్రతిరోజు సమీక్షిస్తున్నారని, వారం, పది రో జుల్లో దాన్యం తరలించేందుకు చ ర్యలు తీసుకోవడం జరిగిందని, రై తులు ఎల్లప్పు డూ వరినే సాగు చే యకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. ఈ సం దర్భంగా వివిధ శాఖల అధికారు లు వారి శాఖ ద్వారా అందించే ప థకాలపై రైతులకు అవగాహన క ల్పించారు. మార్కెట్ కమిటీ చై ర్మ న్ జూకూరి రమేష్, పిఎసిఎస్ అ ధ్యక్షులు నాగరత్నరాజు, సహదే వ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయా దే వి, ఎల్డిఎం శ్రామిక్, జిల్లావ్యవ సా య అధికారి శ్రవణ్ పాల్గొన్నారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ కార్యక్రమానికి అధ్యక్షత వ హించారు.




# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలి




**ప్రజా దీవెన, కోదాడ:** ప్రజా పా ల న ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4 నుండి నిర్వహి స్తున్న రైతు వారోత్సవంలో భాగం గా రైతులకు వివిధ అంశాలపై అవ గాహన కల్పించే క్రమంల కోదాడవ్యవసాయ మార్కెట్ కమిటీ సంతలో నిర్వహించిన అవగాహ న సదస్సు ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రైతులు డిమాండ్ ఉన్న పంటలు పండించా లని, ప్రత్యేకించి ఆయా భూముల కు అనుకూలంగా ఉండే పంటలు పండిస్తే అధిక దిగుబడులతో పా టు, అధిక లాభాలు సాధించవచ్చ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాయి ల్ హెల్త్ కార్డులను మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించిందని, ఆ యా గ్రామాలలోని భూములకు అ నుగుణంగా పంటలు వేసేందుకు జి ల్లా యంత్రాంగం తరుపున అవసర మైతే ఒక డ్రైవ్ లా భూముల సార వంతం పరిశీలించడం జరుగుతుం దని తెలిపారు. పండిన పంటకు పూర్తిస్థాయిలో లాభం వచ్చినప్పు డే రైతు అలాంటి పంటల వైపు మొగ్గు చూపుతాడని, మార్కెట్ సౌ కర్యం కల్పించాల్సిన బాధ్యత ప్ర భుత్వం పై ఉ ంటుందని అన్నారు. రైతులు ఒకే పంటను పండించకుం డా అన్ని రకాల పంటలు పండిం చాలని, ప్రస్తుత వ్యవసాయ పద్ధ తులు, కొత్తగా వస్తున్న మార్పులపై దృష్టి సారించి మారుతున్న పరిస్థి తులకు అనుకూలంగా పంటలు పండించాలని తెలిపారు అలాగే పిఎసిఎస్ చైర్మన్లు మాట్లాడుతూ యూరియా కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాలని రైతులు వారి గ్రామాలలో ఉన్న పిఎసిఎస్ లో అన్ని రుణాలను ఉంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు ముఖ్యంగా రైతులు యూరియా కొరకు బుక్ చేసుకునే విధానాన్ని రద్దు చేయాలని కోరారు చెందిన అధికారులు రైతులకు సూచనలు సలహాలు అందజేశారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ ఎస్.కె బషీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేశ్వరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ రాహుల్ పిఎసిఎస్ చైర్మన్ లు దేగ బాబు, శ్రీనివాసరెడ్డి నంబూరు సూర్యం, నల్లజాల శ్రీనివాసరావు, సైదయ్య,కొత్త బ్రహ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పిఎసిఎస్ సి ఓ లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు అనంతరం చైర్ పర్సన్ తిరుపతమ్మ తన మధురమైన గాత్రంతో రైతులపై చక్కటి పాటను పాడి అందరినీ ఆకర్షించారు అలాగే వడ్లను ఆరబెట్టే యంత్రాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.

# సీఎంను విమర్శిస్తే రాజకీయ సమాధికడతాం

## సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదు

## కేటీఆర్ పై విరుచుకపడ్డ ఎమ్మెల్యే మందుల సామెల్






**ప్రజా దీవెన ,తుంగతుర్తి:** తెలంగా ణ రాష్ట్రంలో ప్రజా పాలన అప్రతి హతంగా కొనసాగుతుందని ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందు తున్నాయని అభివృద్ధి చేస్తున్న సీ ఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థా యి కేటీఆర్ కు లేదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మండిపడ్డారు. బుధవారం మండ ల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ప దేళ్లు బిఆర్ఎస్ పాలనలో రైతుల ను నయవంచన చేసిన నాయకులే నేడు రైతు సమరభేరి పేరుతో సభ లు పెట్టడం విడ్డూరంగా ఉందని ఎ ద్దేవా చేశారు. మీ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రా జెక్టులలో మీ కుటుంబ సభ్యులకు ఎంత వాట ఉందో ప్రజల ముందు చెప్పాలని సవాల్ విసిరారు. నాడు మలిదశ తెలంగాణ ఉద్యమం కో సం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులను అణిచివేసి వారి ని దూరం పెట్టి మీ కుటుంబం పద వులు అనుభవించి తెలంగాణ రా ష్ట్రాన్ని మొత్తం లూటీ చేసిందని వి మర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేటీఆర్ కు తెలివి లేదని మాట్లాడిన వాటికి సమాధానం చె ప్పాలని డిమాండ్ చేశారు.తోడ బుట్టిన చెల్లెనే తెలివి లేదుసోయి లేదనీ విమర్శిస్తుంటే సమాధానం చెప్పలేని దద్దమ్మవు నువ్వు అని అన్నారు. ఏరోజైతే టిఆర్ఎస్ పా ర్టీని బిఆర్ఎస్ అని పెట్టారో ఆ రోజే మీరు మీ బొంద మీరే తొవ్వుకొని అందులో మీరు పడ్డారని అన్నారు. రైతులను కాపాడడానికి ప్రాజెక్టులు కట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గాని రేవంత్ రెడ్డి పైన గాని ఆచి తూచి మాట్లాడకుంటే ప్రజలు తగిన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ రా ష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యు లు చెవిటి వెంకన్న యాదవ్, వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీ గల గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి సింగి ల్ విండో చైర్మన్ గుడిపాటి సైదు లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయ కులు రేగటి రవి, వివిధ మండ లా ల సర్పంచులు,అధ్యక్షులు, మార్కె ట్ కమిటీ డైరెక్టర్లు, యువజన సం ఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రైతేరాజు ప్రజాప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ ప థకాలు అమలు చేస్తూ రైతును రా జును చేయాలనే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్ర జా ప్రభుత్వ నడుస్తుందని తుంగ తుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.ప్రజా పాలన- ప్రగతి ప్ర ణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, మార్కె టింగ్ శాఖ ప్రగతి నివేదిక కార్యక్ర మం బుధవారం మండల కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కా ర్యాలయంలో నిర్వహించారు. ఎఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్ర భుత్వ నడుస్తుందని అన్నారు.రూ. లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్ర భుత్వానికి పదేళ్లు పట్టిందని విమ ర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత వరి వే సిన రైతులకు మద్దతు ధర కల్పి స్తూ సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. సమావేశానికి ముందు జాతీయ గీతాలాపన అ నంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధి కారులు వ్యవసాయ రంగంలో నూ తన పరిజ్ఞానాన్ని రైతులకు పరిచ యం చేశారు అలాగే వ్యవసాయం లో ఏ పంటలు ఏ వాతావరణంలో పండించాలో అలాగే రైతు బీమా సబ్సిడీ పథకాలు పంట రుణాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కా ర్యాలయంలో తుంగతుర్తి మద్దిరా ల నూతనకల్ మండలాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారు ల కు చెక్కులు అందజేశారు.

ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి, మద్దిరాల,నూతనకల్, తహసిల్దార్ లు దయానందం, సబి త, నూతనకల్ శ్రీనివాసరావు, వ్య వసాయ శాఖ ఏడిఏ రమేష్ బా బు, మార్కెట్ కమిటీ కార్యదర్శి సు రేష్ కుమార్, ఏఈఓలు, తుంగ తు ర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ క మిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెం కన్న, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా,తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి, పచ్చిపాల వెంకన్న, నల్లు రామచంద్రారెడ్డి, గ్రా మ శాఖ అధ్యక్షులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టాప్ లేపిన రైజర్స్



## క్లాసెన్, ఇషాన్ హాఫ్ సెంచరీలు

## పేలవ ఫీల్డింగ్‌తో పంజాబ్ కుదేలు

## కూపర్ శతకం వృథా

హైదరాబాద్: ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. టాప్‌నకు దూసుకెళ్లింది. క్లాసెన్ (43 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69), ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55) అర్ధ శతకాలతోపాటు బౌలర్లు సమష్టిగా చెలరేగడంతో ఐపీఎల్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మొత్తం 14 పాయింట్లు సాధించిన సన్‌రైజర్స్ టాప్ లేపగా.. వరుసగా మూడో ఓటమితో పంజాబ్ రెండో స్థానానికి జారింది. తొలుత సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 235/4 స్కోరు చేసింది. నితీశ్ కుమార్ (29 నాటౌట్) రాణించాడు. అర్ష్‌దీప్, చాహల్, ఫెర్గూసన్ తలో వికెట్ దక్కించుకొన్నారు. ఛేదనలో పంజాబ్ ఓవర్లన్నీ ఆడి 202/7 స్కోరు మాత్రమే చేసింది. కూపర్ కనోలీ (107 నాటౌట్) శతకం సాధించాడు. కమిన్స్, శివాంగ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. కమిన్స్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

### ఆరంభంలోనే తడ'బ్యాటు'..:

లక్ష్యం కోసం బరిలోకి దిగిన పంజాబ్ ఘోరంగా తడబడింది. కూపర్ మినహా మిగతా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఓపెనర్లు ప్రియాన్స్ ఆర్య (1), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (3)తోపాటు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (5) సింగిల్ డిజిట్‌కే వెనుదిరగడంతో.. పంజాబ్ 23/3తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో కూపర్, స్టొయినిస్ (28) నాలుగో వికెట్‌కు 40 పరుగుల భాగస్వామ్యంతో ఇన్నింగ్స్‌ను గాడిలోపెట్టే ప్రయత్నం చేశారు. అయితే, స్టొయినిస్‌ను శివాంగ్ అవుట్ చేసి దెబ్బకొట్టాడు. సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతున్న తరుణంలో సూర్యాంశ్ (25)తో కలసి కూపర్ స్కోరు బోర్డును నడిపించే బాధ్యత తీసుకొన్నాడు. పరుగుల వేగం పెరుగుతున్న తరుణంలో సూ ర్యాంశ్‌ను అవుట్ చేసిన కమిన్స్.. ఐదో వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యాన్ని విడదీశాడు. శశాంక్ (4) కూడా విఫలం కావడంతో పంజాబ్ పరాజయం లాంఛనమే అయింది. అయితే, కూపర్, యాన్సెన్ (19) ఏడో వికెట్‌కు 68 పరుగులు జోడించి ఓటమి అంతరాన్ని తగ్గించారు. చివరి ఓవర్‌లో యాన్సెన్‌ను శివాంగ్ అవుట్ చేసినా.. కూపర్ సిక్స్‌తో శతకం పూర్తి చేసుకొన్నాడు.

### అదరగొట్టిన బ్యాటర్లు..:

టాపార్డర్ బ్యాటర్లు దుమ్మురేపడంతో.. సన్‌రైజర్స్ భారీ స్కోరు చేసింది. పంజాబ్ ఫీల్డింగ్ వైఫల్యాలు కూడా ప్రత్యర్థి పుంజుకొనేందుకు అవకాశాలు కల్పించాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ (35), ట్రావిస్ హెడ్ (38) తొలి వికెట్‌కు 54 పరుగులతో అదిరే ఆరంభాన్నిచ్చారు. రెండో ఓవర్‌లో యాన్సెన్ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లు బాదిన అభిషేక్ 21 పరుగులు రాబట్టాడు. అయితే, నాలుగో ఓవర్‌లో ఫెర్గూసన్ బౌలింగ్‌లో సిక్స్ బాదిన అభిషేక్.. ఆ తర్వాతి బంతికి క్యాచౌటయ్యాడు. వన్‌డౌన్‌లో వచ్చిన కిషన్ కూడా బ్యాట్ ఝుళిపించడంతో.. పవర్‌ప్లేను హైదరాబాద్ 79/1తో ముగించింది. ఏడో ఓవర్‌లో హెడ్‌ను అవుట్ చేసిన చాహల్ దెబ్బకొట్టాడు. దీంతో రెండో వికెట్‌కు 30 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఈ దశలో కిషన్, క్లాసెన్ మూడో వికెట్‌కు 88 పరుగులు జోడించి.. జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశారు. చాహల్ బౌలింగ్‌లో పంజాబ్ ఫీల్డర్లు క్యాచ్‌లను చేజార్చడంతో.. బతికిపోయిన వీరిద్దరూ మిడిల్ ఓవర్లలో నిలకడగా స్కోరు బోర్డును నడిపించారు. కాగా, వైశాక్ వేసిన 14వ ఓవర్‌లో గేర్ మార్చిన ఇషాన్ హ్యాట్రిక్ సిక్స్‌లతో అర్ధ శతకం పూర్తి చేసుకొన్నాడు. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లోనే అర్ష్‌దీప్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన నితీశ్.. డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడగా.. ఫిఫ్టీ పూర్తి చేసుకొన్న క్లాసెన్ చక్కని సహకారం అందించాడు. వీరిద్దరూ 32 బంతుల్లో 63 పరుగులు జోడించడంతో.. సన్‌రైజర్స్ స్కోరు 230 దాటింది. కానీ, ఆఖరి బంతికి క్లాసెన్‌ను వైశాక్ అవుట్ చేశాడు.

### స్కోరుబోర్డు

సన్‌రైజర్స్ హైదరాబాద్: అభిషేక్ (సి) అయ్యర్ (బి) ఫెర్గూసన్ 35, హెడ్ (సి) యాన్సెన్ (బి) చాహల్ 38, ఇషాన్ (సి) సూర్యాంశ్ (బి) అర్ష్‌దీప్ 55, క్లాసెన్ (సి) యాన్సెన్ (బి) వైశాక్ 69, నితీశ్ (నాటౌట్) 29; ఎక్స్‌ట్రాలు: 9; మొత్తం: 20 ఓవర్లలో 235/4; వికెట్ల పతనం: 1-54, 2-84, 3-172, 4-235; బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-43-1, యాన్సెన్ 4-0-61-0, ఫెర్గూసన్ 4-0-41-1, చాహల్ 4-0-32-1, వైశాక్ 4-0-54-1.

పంజాబ్: ప్రియాన్ష (సి) మలింగ (బి) కమిన్స్ 1, ప్రభ్‌సిమ్రన్ (సి) కమిన్స్ (బి) నితీశ్ 3, కూపర్ (నాటౌట్) 107, శ్రేయాస్ (సి) కమిన్స్ (బి) మలింగ 5, స్టొయినిస్ (సి) ఇషాన్ (బి) శివాంగ్ 28, సూర్యాంశ్ (సి) అభిషేక్ (బి) కమిన్స్ 25, శశాంక్ (సి) నితీశ్ (బి) సకీబ్ 4, యాన్సెన్ (సి) దూబే (బి) శివాంగ్ 19, వైశాక్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు: 9; మొత్తం: 20 ఓవర్లలో 202/7; వికెట్ల పతనం: 1-4, 2-4, 3-23, 4-63, 5-110, 6-119, 7-187; బౌలింగ్: కమిన్స్ 4-0-34-2, నితీశ్ 2-0-11-1, మలింగ 4-0-36-1, సకీబ్ 4-0-40-1, శివాంగ్ 4-0-45-2, హర్ష్ దూబే 2-0-36-0.

# విరాట్ కోహ్లీ రికార్డును బ్రేక్ చేసిన రోహిత్ శర్మ



ఐపీఎల్ లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ అదరగొట్టింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన పోరులో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తన క్లాస్ పవర్ ఏంటో చూపించాడు. గత కొన్ని మ్యాచులకు దూరంగా ఉన్న హిట్ మ్యాన్.. ప్లేయింగ్ ఎలెవన్ లోకి తిరిగి వచ్చిన వెంటనే విధ్వంసం సృష్టించాడు. అతని మెరుపు బ్యాటింగ్ ధాటికి లక్నో నిర్దేశించిన భారీ లక్ష్యం ముంబై ముందు చిన్నబోయింది. ఈ మ్యాచ్ రోహిత్ శర్మకు బ్యాటింగ్‌లోనే కాకుండా ఒక ప్లేయర్‌గా కూడా చాలా స్పెషల్. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక మ్యాచులు ఆడిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ ఇప్పుడు రెండో స్థానానికి చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ (276 మ్యాచులు)ని అధిగమించి, 277వ మ్యాచ్‌తో రోహిత్ ఈ ఘనత సాధించాడు. ప్రస్తుతం ఎంఎస్ ధోనీ 278 మ్యాచులతో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ ఈ సీజన్‌లో ఇంకా బరిలోకి దిగకపోవడంతో రోహిత్, కోహ్లీ ఇద్దరూ త్వరలోనే అతన్ని దాటే అవకాశం ఉంది. ముంబై ఇండియన్స్ స్పిన్నర్ రఘు శర్మ ప్రస్తుతం ఐపీఎల్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షత్ రఘువంశీని అవుట్ చేసిన తర్వాత అతను చూపించిన ఎమోషనల్ నోట్ అందరినీ ఆకట్టుకుంది. ఆ సెలబ్రేషన్ వెనుక ఉన్న అసలు కారణాన్ని, తన కష్టతరమైన జర్నీని రఘు శర్మ తాజాగా వివరించాడు. తన లైఫ్ మారడానికి ఎంఎస్ ధోనీనే కారణమని అతను చెప్పుకొచ్చాడు. "ఇదంతా 2011 సమయంలో మొదలైంది. మా ఇంట్లో అందరూ డాక్టర్లు, ఇంజనీర్లు ఉండటంతో నేను కూడా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాను. కానీ అప్పుడు నేను చాలా లావుగా ఉండేవాడిని. సుమారు 102 కిలోల బరువు ఉండేవాడిని. 2011 వరల్డ్ కప్ ఫైనల్ లో శ్రీలంకపై ధోనీ కొట్టిన ఆ విన్నింగ్ సిక్సర్ చూశాక నాకు క్రికెట్ పై విపరీతమైన ఆసక్తి కలిగింది. ఆ ఒక్క షాట్ నా ఆలోచనలను మార్చేసింది" అని రఘు తెలిపాడు. తను క్రికెట్ ఆడతానన్నప్పుడు తండ్రి కూడా సపోర్ట్ చేయలేదని రఘు గుర్తు చేసుకున్నాడు. "నువ్వు చాలా లావుగా ఉన్నావు, క్రికెట్ లో చాలా పరిగెత్తాల్సి ఉంటుంది, ఇది నీవల్ల కాదు అని మా నాన్న చెప్పారు. నేను క్రికెట్ నేర్చుకోవడం మొదలుపెట్టినప్పుడు నా వయస్సు 21 ఏళ్లు. అప్పటికే ఏజ్ గ్రూప్ క్రికెట్ ఆడే అవకాశాలన్నీ అయిపోయాయి. కానీ నా లక్ష్యంపై నాకు గురి ఉంది. దేవుడిపై నమ్మకం ఉంచి ప్రాక్టీస్ మొదలుపెట్టాను" అని రఘు ఎమోషనల్ అయ్యాడు.లెగ్ స్పిన్ బౌలింగ్ లో పట్టు సాధించడానికి రఘు శర్మ ఎంతో కష్టపడ్డాడు. వారంలో ఆరు రోజులు కేవలం బౌలింగ్ పైనే ఫోకస్ పెట్టేవాడు. ఇప్పటికీ అతను ప్రతిరోజూ కనీసం 10 ఓవర్ల పాటు బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తాడు. నిరంతరం బౌలింగ్ చేయడం వల్లే మణికట్టు సహజంగా పని చేయడం మొదలవుతుందని అతను నమ్ముతాడు. ఒక ప్రొఫెషనల్ ఇంజనీర్ నుంచి కష్టపడే క్రికెటర్ గా మారడం వెనుక రఘు పడ్డ శ్రమ సామాన్యమైనది కాదు. ముంబై ఇండియన్స్ టీమ్ రఘు శర్మను 2025లో రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. ఆ ఏడాది అతను కేవలం నెట్ బౌలర్‌గా మాత్రమే సేవలు అందించాడు. విఘ్నేష్ పుత్తూర్ గాయపడటంతో రిప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా మెయిన్ టీమ్ లోకి వచ్చాడు. 2025లో ఒక్క మ్యాచ్ ఆడే ఛాన్స్ రాకపోయినా, మేనేజ్మెంట్ అతనిపై నమ్మకంతో రిటైన్ చేసుకుంది. చివరకు 2026లో చెన్నై సూపర్ కింగ్స్ పై రఘు తన ఐపీఎల్ డెబ్యూ చేశాడు. రఘు శర్మ స్టోరీ చూస్తుంటే ఏ వయసులోనైనా కష్టపడితే అనుకున్నది సాధించవచ్చు అని అర్థమవుతోంది.

# విరాట్ కోహ్లీకి సవాల్ విసిరిన అమెరికన్ యూట్యూబర్!





ప్రసిద్ధ అమెరికన్ స్ట్రీమర్ 'ఐషోస్పీడ్'ఎక్కడుంటే అక్కడ సందడి, హంగామా మామూలే. తనదైన శైలిలో అల్లరి చేస్తూ కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఈ యూట్యూబర్, తాజాగా వెస్టిండీస్‌లోని ఆంటిగ్వాలో అడుగుపెట్టి మరోసారి సోషల్ మీడియాను షేక్ చేశాడు. సర్ వివియన్ రిచర్డ్స్ క్రికెట్ స్టేడియంలో వెస్టిండీస్ స్టార్ బౌలర్ అల్జారీ జోసెఫ్‌తో కలిసి స్పీడ్ చేసిన క్రికెట్ విన్యాసాలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి.

దాదాపు 5.5 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్న ఈ స్టార్ స్ట్రీమర్, ఆంటిగ్వా అండ్ బార్బుడా జెర్సీ ధరించి మైదానంలోకి దిగాడు. అల్జారీ జోసెఫ్ బౌలింగ్ చేస్తుంటే నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో నిలబడి నిశితంగా గమనించిన స్పీడ్, ఆ తర్వాత తానే బౌలింగ్ చేయడానికి సిద్ధమయ్యాడు. అయితే అతను బౌలింగ్ చేసిన తీరు చూసి నెటిజన్లు నవ్వు ఆపుకోలేకపోతున్నారు. ఒక ప్రొఫెషనల్ బౌలర్ లాగా కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా బంతిని విసిరి వికెట్లను గిరాటేసిన స్పీడ్, వెంటనే గట్టిగా అరుస్తూ అప్పీల్ చేశాడు. బౌలింగ్ చేసిన అనంతరం స్పీడ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీని ఉద్దేశించి అతను చేసిన కామెంట్స్ నవ్వులు పూయించాయి. "నేనే ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెటర్‌ని కావచ్చు. విరాట్ కోహ్లీ.. నాకు కాల్ చెయ్. ఐసీసీ నాకు ఫోన్ చేయాలి, ముంబై క్రికెట్ టీమ్ నాకు కాల్ చేయాలి" అంటూ కేకలు వేశాడు. "విరాట్.. బ్రో, నువ్వు నాకు కచ్చితంగా కాల్ చేయాల్సిందే" అంటూ తనదైన శైలిలో నవ్వులు పూయించాడు. అమెరికాలో క్రికెట్ అంతగా ప్రాచుర్యం పొందిన క్రీడ కాకపోయినప్పటికీ, గత కొంతకాలంగా స్పీడ్ ఈ ఆటతో వింతైన సంబంధాన్ని పెంచుకుంటున్నాడు. ఈ కరేబియన్ టూర్‌లో అంతకుముందు వెస్టిండీస్ మాజీ కెప్టెన్ డారెన్ సామీ బౌలింగ్‌లోనూ స్పీడ్ బ్యాటింగ్ చేశాడు. ఒక బంతిని క్లీన్‌గా హిట్ చేసిన అతను, ఆ తర్వాత ఔట్ అయ్యాడు. అప్పుడు కూడా "నన్ను అందరూ విరాట్ కోహ్లీ అని పిలుస్తారు" అంటూ సరదాగా వ్యాఖ్యానించాడు. గతంలో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌కు కూడా స్పీడ్ హాజరయ్యాడు. కోహ్లీ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు స్టేడియంలో భారత అభిమానుల మాదిరిగానే ఎంతో ఉద్వేగంతో కోహ్లీని సపోర్ట్ చేస్తూ కనిపించాడు. కోహ్లీ అవుట్ అయినప్పుడు బాధపడటం, సిక్సర్లు కొట్టినప్పుడు చిందులేయడం చూస్తుంటే అతనికి క్రికెట్ పట్ల, ముఖ్యంగా కోహ్లీ పట్ల ఉన్న అభిమానం అర్థమవుతుంది.ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో అంటే స్పీడ్‌కు ఎంత పిచ్చో అందరికీ తెలిసిందే. చాలా సందర్భాల్లో అతను రొనాల్డోను, కోహ్లీని పోలుస్తూ ఉంటాడు. ఈ ఇద్దరు గ్లోబల్ ఐకాన్ల మానసిక దృఢత్వం, వారి స్టార్ పవర్ ఒకేలా ఉంటాయని స్పీడ్ తరచుగా చెబుతుంటాడు. మొత్తానికి, తన అల్లరితో ఆంటిగ్వా స్టేడియాన్ని ఒక ఊపు ఊపేసిన ఐషోస్పీడ్, క్రికెట్ ప్రపంచంలో మరోసారి హాట్ టాపిక్‌గా మారాడు. విరాట్ కోహ్లీ ఈ వీడియోపై ఎలా స్పందిస్తారో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఫైనల్ మ్యాచ్ వేదిక మార్పు..

ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ వేదిక అధికారికంగా ఖరారైంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుహోమ్ గ్రౌండ్ అయిన బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన టైటిల్ పోరును బీసీసీఐ అనూహ్యంగా అహ్మదాబాద్‌కు మార్చింది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానంగా పేరొందిన నరేంద్ర మోదీ స్టేడియం మే 31న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. వాస్తవానికి ప్రతి ఏడాదీ గతేడాది విజేతగా నిలిచిన జట్టు సొంత మైదానంలో ఫైనల్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈ ఏడాది ఆ సంప్రదాయాన్ని పక్కనపెట్టారు. స్థానిక క్రికెట్ అసోసియేషన్, అధికారుల నుంచి వచ్చిన కొన్ని డిమాండ్లు తమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ఆ కారణం వల్లే ఫైనల్ వేదికను అహ్మదాబాద్‌కు మార్చామని బీసీసీఐ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా వెల్లడించారు. ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌ల పూర్తి షెడ్యూల్‌ను బోర్డు బుధవారం విడుదల చేసింది. గత ఐదేళ్లలో అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరగడం ఇది నాలుగోసారి కావడం విశేషం. మే 26 నుంచి ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు మొదలుకానున్నాయి. వేదిక మార్పుపై బీసీసీఐ చేసిన ప్రకటనలో నిబంధనలకు విరుద్ధమైన డిమాండ్ల గురించి ప్రస్తావించారే తప్ప, అసలు కారణం ఏమిటో నేరుగా చెప్పలేదు. అయితే పలు నివేదికల ప్రకారం చూస్తే, స్థానిక రాజకీయ నాయకుల నుంచి వచ్చిన అసాధారణ డిమాండ్ల వల్లే ఈ మార్పు జరిగినట్లు స్పష్టమవుతోంది. ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌కు ముందే కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయనంద్ కాశప్పనవర్ బహిరంగంగానే వీఐపీ పాస్‌ల డిమాండ్ తెరపైకి తెచ్చారు. ప్రజాప్రతినిధులమైన తాము క్యూలో నిలబడలేమని, ప్రతి ఎమ్మెల్యేకు కనీసం ఐదు ఐపీఎల్ టికెట్లు ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. ఆ తర్వాత వెంటనే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ఎంపీలు, ఎమ్మెల్యేలకు మ్యాచ్‌కు మూడు ఉచిత టికెట్ల చొప్పున కేటాయిస్తామని వెల్లడించారు. బీసీసీఐ ఈ వ్యవహారంపై నేరుగా స్పందించనప్పటికీ, వేదికను మార్చడం వెనుక ఉన్న అసలు కారణం ఇదేనని క్రీడా వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. నల్ మ్యాచ్ కోసం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఎంచుకోవడానికి బలమైన కారణాలే ఉన్నాయి. అత్యధిక సీటింగ్ సామర్థ్యం ఉన్న ఈ మైదానం ఇప్పటికే ఎన్నో ప్రతిష్టాత్మక మ్యాచ్‌లకు విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చింది. ఇక్కడ అత్యుత్తమ మౌలిక సదుపాయాలు ఉండటంతో పాటు, బయటి వ్యక్తుల నుంచి అనవసరమైన ఒత్తిళ్లు తక్కువగా ఉంటాయి.

భారీ అంచనాలు ఉండే ఫైనల్ లాంటి మ్యాచ్‌ను సురక్షితమైన, నియంత్రిత వాతావరణంలో నిర్వహించడానికి బీసీసీఐకి ఇది సరైన వేదికగా మారింది. ఒక రకంగా చెప్పాలంటే, ఈ వేదిక మార్పు కేవలం సౌలభ్యం కోసమే కాకుండా, నిర్వహణపై తమకు పూర్తి పట్టు ఉండేలా బోర్డు తీసుకున్న జాగ్రత్తగా పరిగణించవచ్చు.



ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ పూర్తి షెడ్యూల్ ఈ విధంగా ఉంది. లీగ్ దశలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య మే 26న ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో క్వాలిఫయర్-1 మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత మే 27న న్యూ చండీగఢ్‌లోని న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మూడో, నాలుగో స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్‌లో తలపడతాయి. అదే మైదానంలో మే 29న క్వాలిఫయర్-2 జరగనుంది. క్వాలిఫయర్-1లో ఓడిన జట్టు, ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు ఈ మ్యాచ్‌లో ఫైనల్ బెర్త్ కోసం పోటీపడతాయి. ఇక విజేతను నిర్ణయించే గ్రాండ్ ఫైనల్ మే 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో అట్టహాసంగా జరగనుంది. ఈ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లను మూడు వేర్వేరు నగరాల్లో నిర్వహించడం ఈ సీజన్‌లో తీసుకున్న ప్రత్యేక నిర్ణయమని, బెంగళూరు వ్యవహారం వల్లే ఈ రకమైన మార్పులు చేయాల్సి వచ్చిందని బోర్డు వివరించింది.



# నితిన్ కొత్త సినిమా పూజా కార్యక్రమంతో ప్రారంభరం

యంగ్ హీరో నితిన్ కథానాయకుడిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై రూపొందుతున్న తాజా చిత్రం నేడు అత్యంత వైభవంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైన ఈ చిత్ర ప్రారంభోత్సవానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరై సందడి చేశారు. ఈ సినిమా ద్వారా సోము నర్రి దర్శకుడిగా వెండితెరకు పరిచయమవుతుండగా, 'అశోకవనంలో అర్జున కళ్యాణం' ఫేమ్ రితికా నాయక్ నితిన్ సరసన కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు ఇతర పనులు పూర్తి చేసుకుని, మే రెండో వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను జరుపుకోనుంది. వరుస విజయాలతో జోరు మీదున్న సితార సంస్థ ఈ సినిమాతో నితిన్‌కు ఒక భారీ కమర్షియల్ సక్సెస్‌ను అందించేందుకు సిద్ధమైంది. త్వరలోనే ఈ చిత్ర టైటిల్ మరియు పూర్తి నటీనటుల వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.

# జాన్వీ హొయలు ఆ రేంజులో..

బాలీవుడ్ అందాల నటి జాన్వీ కపూర్ ప్రస్తుతం నటనా రంగంలోనే కాదు.. ఫ్యాషన్ ప్రపంచంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. అటు బాలీవుడ్‌లో తిరుగులేని ఫ్యాషనిస్టాగా గుర్తింపు పొంది.. ప్రతి ఈవెంట్‌లోనూ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఫ్యాషన్ ఇండస్ట్రీ - సినిమాల మధ్య సమతుల్యతను కాపాడుకుంటూ ఒక గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా జాన్వీ ప్రముఖ పంజాబీ గాయకుడు ఆలపించిన గీతానికి అందమైన ఎక్స్ ప్రెషన్స్ తో ఇమ్మిటేట్ చేస్తూ యూత్ ని టీజ్ చేస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో ఇంటర్నెట్ లో వైరల్ గా దూసుకెళుతోంది. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. దక్షిణాది చిత్ర పరిశ్రమలో అగ్ర హీరోయిన్‌గా ఎదగాలనే లక్ష్యంతో ఉన్న జాన్వీకి, ఎన్టీఆర్ సరసన నటించిన -దేవర- చిత్రం భారీ విజయాన్ని అందించడమే కాకుండా.. ఇక్కడ బలమైన పునాదిని వేసింది. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన -పెద్ది- సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తుందని భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో రామ్ చరణ్ లాంటి పాన్ ఇండియా హీరోలతో పనిచేయడం జాన్వీ మార్కెట్ వాల్యూను మరింత పెంచుతోంది. -పెద్ది- చిత్ర బృందం ఇప్పటివరకు జాన్వీకి సంబంధించిన విజువల్స్ ని కానీ.. తన పాత్ర స్వభావాన్ని వెల్లడించకుండా సస్పెన్స్ మెయింటెయిన్ చేస్తోంది. అయితే సుకుమార్ రైటింగ్స్ వంటి ప్రతిష్టాత్మక బృందాలు రూపొందిస్తున్న చిత్రాల్లో నాయిక పాత్రలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. జాన్వీ కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా నటిగా తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించే అవకాశం ఉందని అభిమానులు ఆశిస్తున్నారు. నటిగా తన అస్తిత్వాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి జాన్వీకి ఇది సదవకాశం. జాన్వీ తన తల్లి శ్రీదేవి నటించిన -జగదేకవీరుడు అతిలోకసుందరి- వంటి క్లాసిక్ చిత్రాల సీక్వెల్స్‌లో నటించాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. -పెద్ది- తర్వాత రామ్ చరణ్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్‌లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు.





# నేహా శెట్టి అందాల వర్షం..

'డీజే టిల్లు' సినిమాతో యూత్ గుండెల్లో 'రాధిక'గా ముద్ర వేసుకున్న నేహా శెట్టి, తన గ్లామర్‌తో నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. తాజాగా మాల్దీవుల సముద్ర తీరాన వైట్ డ్రెస్‌లో మెరిసిపోతూ కొన్ని క్రేజీ ఫోటోలను షేర్ చేసింది. "కాట్ ఏ వైబ్ బై ది సీ" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, ఆ ఫోటోల్లోని ఆమె స్టైలిష్ లుక్ ఇప్పుడు ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి. అవకాశాల కోసం ఎదురుచూస్తున్నా, సోషల్ మీడియాలో మాత్రం నేహా తన క్రేజ్‌ను అస్సలు తగ్గించుకోవడం లేదు. ఆ విశేషాలు చూద్దాం

వేసవి తాపాన్ని తగ్గించడానికి నేహా శెట్టి సముద్ర తీరాన్ని ఎంచుకుంది. ఈ ఫోటో షూట్‌లో ఆమె ధరించిన తెల్లటి డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'స్టిచ్డ్ అల్మారీ' అనే బ్రాండ్ రూపొందించిన ఈ కస్టమ్ మేడ్ అవుట్‌ఫిట్‌లో నేహా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇక కట్-అవుట్ డిజైన్, కింద వైపు సముద్ర అలల కదలికలను తలపించేలా ఉన్న ఫ్రింజ్డ్ హెమ్ లైన్ ఆమెకు పక్కా రిసార్ట్ వేర్ లుక్‌ను ఇచ్చాయి. ఈ డ్రెస్ నేహా బాడీ లాంగ్వేజ్‌కు సరిగ్గా నప్పింది.

ఆకాష్ పూరి 'మెహబూబా' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నేహాకు, అసలైన గుర్తింపు ఇచ్చింది మాత్రం సిద్దు జొన్నలగడ్డ సరసన నటించిన 'డీజే టిల్లు' చిత్రమే. ఇక అందులో రాధిక పాత్ర ఎంత పాపులర్ అయ్యిందో మనందరికీ తెలిసిందే. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినా, అవి ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. దీంతో ఈ అమ్మడికి మెల్లగా అవకాశాలు తగ్గాయి. అయితేనేం, సోషల్ మీడియా ద్వారా నిరంతరం ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంటూ తన గ్లామర్ పవర్ చూపిస్తోంది.

# 600 కోట్ల భారీ బడ్జెట్‌తో రజనీ, కమల్ మూవీ

దక్షిణాదిలో మాత్రమే కాకుండా మొత్తం భారతీయ సినీ పరిశ్రమలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారిన భారీ ప్రాజెక్ట్ ఏదైనా ఉందంటే అది సూపర్ స్టార్ రజనీకాంత్, విశ్వనటుడు కమల్ హాసన్ కలిసి నటించబోతున్న మల్టీస్టారర్ సినిమా. ఈ చిత్రాన్ని ప్రతిభావంతుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమాపై భారీ స్థాయిలో అంచనాలు నెలకొనగా, తాజాగా వినిపిస్తున్న వార్తలు మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. సినీ వర్గాల్లో ప్రచారం ప్రకారం ఈ సినిమాకు సుమారు రూ.600 కోట్ల భారీ బ్జడెట్ కేటాయించినట్టు సమాచారం. ఇది నిజమైతే భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలిచే అవకాశముంది. ఈ భారీ వ్యయంలో ఎక్కువ భాగం ప్రధాన నటులు మరియు సాంకేతిక బృందం పారితోషికాలకే వెళ్తున్నట్టు తెలుస్తోంది.ముఖ్యంగా రజినీకాంత్, కమల్ హాసన్ లాంటి దిగ్గజ నటులు ఒకే సినిమాలో నటించడం వల్ల వారి పారితోషికాలు కూడా అత్యంత భారీగా ఉన్నాయని సమాచారం. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కూడా తన విజయాల నేపథ్యంలో మంచి మొత్తాన్ని అందుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నది ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ రవిచందర్ కాగా, ఆయన సంగీతం ఈ సినిమాకు మరో ప్రధాన బలం కానుంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను కమల్ హాసన్‌కు చెందిన నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ నిర్మిస్తోంది. అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రం రూపొందనుందని సమాచారం. ప్రస్తుతం ముందస్తు పనులు వేగంగా కొనసాగుతుండగా, త్వరలోనే ఈ సినిమా చిత్రీకరణ పూర్తి స్థాయిలో ప్రారంభం కానుంది. ఇంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ మల్టీస్టారర్‌ను దర్శకుడు నెల్సన్ ఎలా రూపొందిస్తాడో అన్నది ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. మొత్తానికి రజినీకాంత్ , కమల్ హాసన్ కలయిక, నెల్సన్ దర్శకత్వం, అనిరుధ్ సంగీతం కలిసివచ్చి ఈ సినిమాను భారతీయ సినీ రంగంలో ఒక కొత్త మైలురాయిగా నిలబెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA